


www.aksharamtelugudaily.com

# సుఖీ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 3 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 300 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బాసరకు పోటెత్తిన భక్తులు




# రాష్ట్రంలో తేలిన బీసీల లెక్క..

**జనాభాలో సగానికి పైనే! సర్వే వివరాలను వెల్లడించిన సబ్ కమిటీ**

**అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే సర్వే..96.9 శాతం ప్రజలు పాల్గొన్నారు**

**దేశ చరిత్రలో గొప్ప ముందడుగు..నేడు క్యాబినెట్‌కు నివేదిక: మంత్రి ఉత్తమ్**

**తెలంగాణ బీసీ ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగింది: పొన్నం**



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):** తెలంగాణలో కులాలవారీ జనాభా లెక్క తేలింది. రాష్ట్రంలో ఏ సామాజికవర్గం వారు ఎంతమంది ఉన్నారనే వివరాలు సేకరించేందుకు చేపట్టిన కులసర్వే నివేదిక ప్రభుత్వానికి అందింది. సర్వే నివేదికను ప్రణాళిక విభాగం అధికారులు ఆదివారం క్యాబినెట్ సబ్‌కమిటీకి అందజేశారు. అనంతరం నివేదిక వివరాలను సబ్‌కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సభ్యులుగా ఉన్న మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ వివరాల ప్రకారం.. రాష్ట్ర జనాభాలో బీసీలు 46.25 శాతం, ముస్లింలలో బీసీలు 10.08 శాతం ఉన్నారని తెలిపారు. ఈ రెండు వర్గాలు కలిసి మొత్తం బీసీలు 56.33 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇక ఎస్సీలు 17.43 శాతం ఉండగా, ఎస్టీలు 10.45 శాతం ఉన్నారని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఓసీలు 13.31 శాతం ఉండగా.. ముస్లింలలో ఓసీలు 2.48 శాతం ఉన్నట్లు తెలిపారు. వీరితో కలిపి మొత్తం ఓసీ జనాభా 15.79 శాతం ఉందన్నారు. ఓసీలు, బీసీల్లోని ముస్లింలంతా కలిసి రాష్ట్రంలో ముస్లింల జనాభా 12.56 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ, విద్య సర్వేలో రాష్ట్రం మొత్తం జనాభాలో 96.9 శాతం మంది పాల్గొన్నారని తెలిపారు. మరో 3.1 శాతం (సుమారు 16 లక్షల) మంది వివిధ కారణాలతో సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. రాష్ట్రంలోని 3.70 కోట్ల జనాభాలో 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొనడం చాలా సంతృప్తిగా ఉందని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారని, 58 రోజుల్లో సర్వేను పూర్తిచేశారని వెల్లడించారు. సర్వేను ప్రశాంతంగా పూర్తిచేసినందుకు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సర్వే విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి ఎప్పటికప్పుడు సూచనలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మంత్రి ధన్యవాదాలు చెప్పారు. సర్వే నిర్వహణ, నివేదిక రూపకల్పన..

# బీసీ కోటాపై నేడు అసెంబ్లీ

- -కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపైనా చర్చ
- -శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశం
- -దానికి ముందు రాష్ట్ర మంత్రివర్గ భేటీ
- -వర్గీకరణపై సబ్ కమిటీకి నేడు కమిషన్ నివేదిక
- -బీసీ రిజర్వేషన్లపై బూసాని కమిషన్ నివేదిక కూడా
- -వీటిపై మంత్రివర్గ సమావేశంలో చర్చ
- -రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు?
- -'స్థానికం'లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో
- -తీర్మానం.. చట్టసవరణకు కేంద్రానికి వినతి!
- -11 వరకు పార్లమెంటు సమావేశాలు
- -కేంద్రం స్పందించకుంటే పాత రిజర్వేషన్ల మేరకే..
- -పార్టీ పరంగా బీసీలకు 42 టికెట్లు ఇచ్చే చాన్స్!



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):** స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. మంగళవారం శాసనసభ, మండలి ప్రత్యేక భేటీ జరగనుంది. దానికి ముందు ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై అజెండాను ఖరారు చేయనుంది. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత

# ముహూర్తాలకు వేళాయె..



- మాఘమాసంలో మోగనున్న పెళ్లి భాజాలు
- మే 23 వరకు శుభఘడియలు
- కిటకిటలాడుతున్న వస్త్ర దుకాణాలు
- ముందస్తుగా కల్యాణ మండపాలు బుకింగ్
- ఫంక్షన్ హాల్స్ నుంచి భోజనాల వరకు అన్నీ ప్యాకేజీలే

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):** మాఘమాసంలో పెళ్లి ముహూర్తాలు ఆదివారం నుంచి మొదలయ్యాయి. ఎవరిని కదిలించినా మాఘమాసం పెళ్లి ముహూర్తాల్లోనే ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# ముందే వచ్చేసిన వేసవి

**రోజు రోజుకి పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):** వేసవి కాలం అంటే ఏప్రిల్, మే నెలలని చెప్పేస్తాం. కానీ వాతావరణ మార్పుల కారణంగా జనవరి, ఫిబ్రవరి నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. వేసవి ముందుగానే వచ్చేసిందా అనే భావన మనలో కలుగుతోంది. ఏటా ఉష్ణోగ్రతల్లో రికార్డు స్థాయి పెరుగుదల నమోదు అవుతోంది. గత శతాబ్దకాలంలో 2024 అత్యంత వేడి సంవత్సరంగా నమోదు అయ్యింది. 2025 కూడా దే మాదిరిగా ఉంటుందని వాతావరణ నిపుణులు కూడా అంచనా వేస్తున్నారు.



# బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నా

**పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



# ఏ ఒక్క మురికివాడను కూల్చం..

**మోదీ భరోసా**



# అమ్మాయిలు అద్వితీయం

**అండర్-19 టీ20 ప్రపంచకప్ విజేత భారత్**

**ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం** 11లో

**తెలంగాణ స్టార్ త్రిష ఆల్‌రౌండ్ ప్రదర్శన**

**పలువురు ప్రముఖుల అభినందనలు**



# రాష్ట్రంలో తేలిన బీసీల లెక్క..

ప్రభుత్వానికి పెద్ద విజయమని అన్నారు.

వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష అని, దానిని నెరవేర్చేందుకే కులసర్వే చేపట్టామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సర్వే నివేదిక రావడంతో ఈ దిశగా ఒక కీలక అడుగు పడిందన్నారు. "మా పార్టీ అగ్రనేత, కాబోయే ప్రధానమంత్రి రాహుల్‌గాంధీ ఆలోచనతోనే తెలంగాణలో మా ప్రభుత్వం కులసర్వే చేపట్టింది. సామాజిక న్యాయం సాధించడం కోసం తెలంగాణలో జరిగిన కులసర్వే భారతదేశ చరిత్రలో ఒక గొప్ప ముందడుగు" అని ఉత్తమ్ వ్యాఖ్యానించారు. ఈ సర్వే నివేదికను మంగళవారం ఉదయం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెడతామన్నారు. సామాజిక విప్లవం తీసుకురావడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. స్వాతంత్ర్యం తరువాత చాలాసార్లు జనాభా గణన జరిగిందని, కానీ... ఎప్పుడూ సామాజిక న్యాయం కోసం కుల సర్వే వాస్తవికంగా జరగలేదని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక.. సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం చేయాలనే ఉద్దేశంతో వాస్తవ వివరాల కోసం ఈ సర్వేను నిర్వహించిందని చెప్పారు. ఇందుకోసం కర్ణాటక, బిహార్‌లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశామని, ఆ ఫలితాలను కులసర్వే విధాన రూపకల్పనలో అనుసంధానం చేశామని తెలిపారు. వివిధ ప్రజాసంఘాలు, సామాజికవేత్తలు, మేధావులు, ఇతర వర్గాల వారి అభిప్రాయాలనూ పరిగణనలోకి తీసుకున్నామన్నారు.

కుల సర్వే చరిత్రాత్మకం..

తెలంగాణ బీసీ ఉద్యమ చరిత్రలో కులసర్వే నివేదిక సువర్ణాక్షరాలతో లిఖించదగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గతేడాది ఫిబ్రవరి 4న క్యాబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాన్ని ఏడాదిలోపు పూర్తిచేశామని తెలిపారు. దీని ద్వారా బలహీన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎంతగా కట్టుబడి ఉందో స్పష్టమవుతోందన్నారు. ఈ సర్వేను అడ్డుకోవడానికి కొంత మంది అనేక రకాలుగా అడ్డుపడ్డారని ఆరోపించారు. అయినా అందరి సహకారంతో ప్రభుత్వం వివరాలు సేకరించిందని చెప్పారు. సర్వేను ప్రశాంతంగా పూర్తిచేసినందుకు అధికారులు సందీపకుమార్ సుల్తానియాతో పాటు హైదరాబాద్ కలెక్టర్ దురిశెట్టి అనుదీపను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీపకుమార్ సుల్తానియా మాట్లాడుతూ సర్వే నిర్వహించిన తీరును వివరించారు. రాష్ట్రాన్ని 94,261 ఎన్యుమరేటర్ బ్లాక్‌లుగా విభజించి.. 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా పరిగణించి సర్వే చేపట్టామన్నారు. ఎన్యుమరేటర్ల పనితీరు, సర్వే నిర్వహణను పరిశీలించడానికి 9,628 సూపర్‌వైజర్లను నియమించామని తెలిపారు. 75 ప్రశ్నలతో ప్రశ్నావళి రూపొందించి, దాని ప్రకారం వివరాలను సేకరించామన్నారు.

జనాభా వారీ సర్వే వివరాలు..

మొత్తం కుటుంబాలు: 1,12,15,134,

జనాభా: 3,54,77,554

పురుషులు: 1,79,21,183 (50.51%)

స్త్రీలు: 1,75,42,579 (49.45%)

థర్డ్‌జెండర్ : 13,774 (0.04%)

కులాల వారీ వివరాలు..

ఎస్సీలు: 61,84,319

ఎస్టీలు: 37,05,929.

బీసీలు: 1,64,09,179

బీసీ ముస్లింలు: 35,76,588

బీసీలు, బీసీ ముస్లింలు కలిపి

ఓసీ ముస్లింలు: 8,80,424 (2.48శాతం)

ఓసీలు: 38,30,691 (13.31 శాతం)

ఓసీలు, ఓసీ ముస్లింలు కలిపి: 47,21,115

మొత్తం ముస్లింలు: 44,57,012 (12.56 %)

ఇదీ లెక్క.. (శాతాల్లో)

బీసీలు 46.25

ముస్లింలలో

బీసీలు 10.08

మొత్తం బీసీలు 56.33

ఎస్సీలు 17.43

ఎస్టీలు 10.45

ముస్లింలతో కలిసి

ఓసీలు 15.79

# బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):**
సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి చూపినందుకు నిరసనగా డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్షకు నిరసనగా ఆదివారం ట్యాంక్ బండపై ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో నిరసన చేపట్టారు. అనంతరం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కేడర్‌కు ఆయన పిలుపు నిచ్చారు.

తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలని ఆయన సూచించారు. రాష్ట్రానికి కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి రాష్ట్రాభివృద్ధి పట్టదా? అంటూ వారిని పీసీసీ చీఫ్ నిలదీశారు. తెలంగాణ పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తున్నారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

తెలుంగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్లుగా ఉందన్నారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు ఉన్నారని.. అయినా తెలంగాణకు కేంద్రం గాడిదగుడ్డు ఇచ్చిందంటూ మండిపడ్డారు.

'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అంటూ తెలుగు గేయం వినిపించి తెలుగు వారి ఆకాంక్షలకు, తెలుగు నేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని వ్యంగ్యంగా అన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమే అన్నట్లుగా ఉందన్నారు. రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ.. జాతి సమగ్రతను పక్కన పెట్టిందని ఈ సందర్భంగా కేంద్రంపై ఆయన నిప్పులు చెరిగారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కొంచెం కూడా పట్టించుకోలేదంటూ కేంద్ర వైఖరిని తప్పు పట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల బీజేపీ సవితి ప్రేమను తెలియజేస్తుందన్నారు.
అయినా కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యమవుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు కేవలం 2.10 శాతమే మాత్రమే తిరిగి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో సుమారు రూ. లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు కూడా తిరిగి ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలు, మెట్రో రెండో దశకు నిధుల కేటాయింపుతో పాటు ఇతర రంగాలకు కేటాయింపులు శూన్యమని గుర్తు చేశారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.

2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించరన్నారు. తెలంగాణ అభ్యున్నతి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతీ తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాలిసిన అవసరం ఉందని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్‌తోపాటు తెలంగాణవాదులు ముందుకు రావాలంటూ పిలుపు నిచ్చారు. మాటిమాటికి ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు.. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనను విమర్శిస్తారని.. మరి ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులపై వారు ఏం సమాధానం చెబుతారంటూ ఈ సందర్భంగా వారిని నిలదీశారు.
రాష్ట్ర నిధుల కోసం సీఎం రేవంత్, మంత్రులు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి యాచించిన తెలంగాణకు మాత్రం ఒరిగిందేమీ లేదని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు ఇచ్చారు.

అక్షింతలకు ఓటెద్దామా? అభివృద్ధికి ఓటెద్దామా?
మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బీజేపీ వ్యవహారశైలిపై మంత్రి సీతక్క మండిపడ్డారు. తెలంగాణ అంటే బీజేపీకి పిచ్చి విద్వేషమని విమర్శించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. వారు బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. అక్షింతలకు ఓటేస్తే తెచ్చింది గుండు సున్నా అని పేర్కొన్నారు.

అక్షింతలు కాదు అభివృద్ధికి నిధులు ఇవ్వండంటూ కేంద్రాన్ని కోరారు. అయినా తెలంగాణపై ఇంత దారుణమైన వివక్షత ఎందుకు? అంటూ కేంద్రాన్ని ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. విభజన హామీలు ఎందుకు అమలు చేయలేదంటూ కేంద్రాన్ని నిలదీశారు. అక్షింతలకు ఓటెద్దామా? అభివృద్ధికి ఓటెద్దామా? అంటూ పార్టీ కేడర్‌ను ఆమె ప్రశ్నించారు. తెలంగాణకి ప్రత్యేక బడ్జెట్ ప్రకటించాలంటూ కేంద్రాన్ని సీతక్క డిమాండ్ చేశారు.

చరిత్రహీనులుగా మిగలకండి..
ఇదే నిరసన దీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలు కలిపితేనే కేంద్రమవుతోందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణపై కేంద్రానికి ఎందుకు ఇంత వివక్షా అంటూ సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నిధుల కోసం బీజేపీ ఎంపీలు గొంతెత్తాలని ఈ సందర్భంగా వారిని డిమాండ్ చేశారు.

చరిత్రహీనులుగా మిగలకండంటూ బీజేపీ ఎంపీలకు ఆయన హితవు పలికారు. ప్రభుత్వం తరఫున నిధులు కావాలని కాలుకు బలపం కట్టుకొని తిరిగినా ఎందుకు ఇవ్వట్లేదని కేంద్రాన్ని ఆయన బల్లగుద్ది మరి ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాలంటూ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు పార్టీ అగ్రనేతలు సూచించారు.

# ఏ ఒక్క మురికివాడను కూల్చం..

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

మహిళలందరికీ రక్షణ కవచం
దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్శిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాళ్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

నెహ్రూ, ఇందిరపై చురకలు

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

కార్యకర్తలకు దిశానిర్దేశం

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యుటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

# ముందే వచ్చేసిన వేసవి

2023లో 6నెలలు 2024లో ఏడాది పొడవునా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. 1901 నుంచి సేకరిస్తున్న సమాచారం ప్రకారం 2024 అత్యంత వేడి సంవత్సరంగా రికార్డ్ క్రియేట్ చేసింది. ఉష్ణోగ్రత సగటున 0.65 డిగ్రీలు పెరిగింది. గతఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్యలో సాధారణం కంటే 0.37 డిగ్రీలు పెరిగింది. ఈ ఏడాది జనవరిలో ఉష్ణోగ్రత సగటున 0.94 డిగ్రీలు పెరిగింది. 1958లో 1.17,1990లో 0.97 డిగ్రీలు పెరిగాయి. ఆ తర్వాత కూడా ఇదే అధికం. ఇక ఎపి , తెలంగాణాలలో కూడా జనవరి చివరి వారం నుంచే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.. జనవరి 15 వ తేది నాటికి 27 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు ఉండగా జనవరి 31వ తేది నాటికి అది 31 డిగ్రీలకు చేరింది.. ఇక ఫిబ్రవరి ఏడో తేదినాటికి మరో మూడు డిగ్రీలు పెరిగి 34 కి చేరవచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది.వాతావరణ మార్పుల ప్రభావం లానినా పరిస్థితులపై కూడా పడుతోంది. లానినా పరిస్థితులు బలహీనపడటంతో శీతాకాలంలోనూ చలి తీవ్రత అసాధారణంగా లేదు. వచ్చే వారం నుంచి తూర్పు, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే సూచనలు ఎక్కువగా ఉన్నాయి. ఈ నెల మొదటి వారంలోనే ఉత్తర, మధ్య, తూర్పు భారతంలోని కొన్ని ప్రాంతాల్లో 5 డిగ్రీల వరకు పెరుగుతాయని నిపుణులు భావిస్తున్నారు. దక్షిణ, వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు మినహా అన్ని ప్రాంతాల్లోనూ వేడి వాతావరణం నెలకొంటుందని చెబుతున్నారు. కేరళలో జనవరిలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదు అయ్యాయి.

# బాసరకు పోటెత్తిన భక్తులు

### వసంత పంచమి వేళ అక్షర శ్రీకార పూజలు
### పొరుగు రాష్ట్రాల నుంచి కూడా కాలి నడకన వచ్చిన భక్తులు

బాసర, ఫిబ్రవరి 2: వసంత పంచమి వేళ నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు కూడా జరిపించుకున్నారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో మూడు నుంచి 5 గంటల సేపు వేచి చూడాల్సి వచ్చింది. నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో భక్తులు కాలినడకన బాసర చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.
భక్తులకు ఏర్పాట్లు సరిపోకపోవడంతో అడుగడుగునా ఇబ్బందులు తలెత్తాయి. తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తగిన స్థాయిలో ఏర్పా టు చేయకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమాచార బోర్డులు, సహాయ కేంద్రాలు, హెల్ప్‌డెస్కులు వంటివి ఏర్పాటు చేయకపోవడంతో ఏ క్యూలైన్ ఎటు వైపు ఉందో, ఎక్కడ ఏం జరుగుతుందో తెలియక భక్తుల్లో గందరగోళం నెలకొంది.

# బీసీ కోటాపై నేడు అసెంబ్లీ

నివేదికను ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది. అలాగే ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సోమవారం నివేదిక ఇవ్వనుంది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై సమీక్షించనున్నారు.అనంతరం ఈ అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమవనున్న సమావేశం.. ఈ అంశాలపై చర్చ ముగిసే వరకూ కొనసాగనుంది. బీసీ కేటగిరీ ముస్లింలతో కలుపుకొని రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతం మేరకు ఉన్నట్లు సమగ్ర కులగణన సర్వే తేల్చింది. ఈ వివరాల ఆధారంగానే బూసాని వెంకటేశ్వరరావు కమిషన్.. స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు. కులగణన సర్వే ప్రకారం ఎస్సీ, ఎస్టీ జనాభా 27.88 శాతం మేరకు ఉంది. అంటే వారికి స్థానిక సంస్థల్లో 27 నుంచి 28 శాతం వరకు రిజర్వేషన్ కల్పించాల్సి ఉంటుంది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం బీసీలకు దక్కే రిజర్వేషన్ 22-23 శాతం మాత్రమే. బీసీ జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ పెంచాలంటే పార్లమెంటులో చట్ట సవరణ చేయడంతో పాటు 9వ షెడ్యూల్‌లో పేర్కొనాల్సిందే. ఈ మేరకు సమగ్ర వివరణతో కూడిన నివేదికను బూసాని కమిషన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు పెంచడానికి వీలుగా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించి, కేంద్రానికి పంపనున్నట్లు తెలిసింది. అలాగే ఎస్సీ వర్గీకరణపైనా అసెంబ్లీలో చర్చించి, నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.
సర్పంచ్ ఎన్నికలకు ముందే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సర్కారు కొలువుదీరి ఏడాది పూర్తయినా తమకు ఇంకా పదవులు దక్కకపోవడంపై క్షేత్రస్థాయి నేతల్లో కొంత అసహనం ఉంది. స్థానిక ఎన్నికలను త్వరితగతిన నిర్వహించాలంటూ వారు పార్టీ రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. దీంతో పార్టీ గుర్తుపై జరిగే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలనే ముందుగా నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని యోచిస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతామని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలే స్థానిక ఎన్నికల ముందు ప్రభుత్వానికి సవాల్‌గా మారాయి. సీఎం మాత్రం ఈ రెండు అంశాల్లోనూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది.స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అయితే అందుకు పార్లమెంటులో చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని అసెంబ్లీ ద్వారా ప్రజల దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ చర్చలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులనూ భాగస్వాములను చేసి.. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే చట్టాన్ని సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ఆమోదించనున్నారు. పార్లమెంటు సమావేశాలు ఈ నెల 11 వరకు జరగనున్న నేపథ్యంలో అసెంబ్లీ తీర్మానాన్ని బుధవారం కేంద్రానికి పంపనున్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై దాఖలైన పిటిషన్ల మీద విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. ఎప్పటిలోగా ఎన్నికలు నిర్వహిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీనికి రేవంత్ సర్కారు సమాధానం ఇవ్వాల్సి ఉంది. మరోవైపు స్థానిక ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు పెండింగ్‌లో పడిపోతున్నాయి. ఈ క్రమంలో పార్లమెంటు బడ్జెట్ తొలి సెషన్ ముగిసే వరకూ ప్రభుత్వం వేచి చూడనుంది. ఆలోగా స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంపుపై కేంద్రం స్పందించకపోతే పాత రిజర్వేషన్ల ప్రకారమే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అయితే కాంగ్రెస్ పార్టీ పక్షాన బీసీలకు 42 శాతం టికెట్లను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# ముహూర్తాలకు వేళాయే..

మే 23 వరకు ముహూర్తాలు ఉన్నాయి. మళ్లీ మే 28న జ్యేష్ట మాసం ప్రారంభం అవుతుంది. దీంతో జిల్లాలో పెళ్లి సందడి మొదలైంది. వీటి కోసం ఇప్పటికే ఫంక్షన్‌హాళ్ల నుంచి మొదలుకొని క్యాటరింగ్, పెళ్లి మండపాలు, బ్యాండ్ మేళాలు, పురోహితుల వరకు బుకింగ్‌లు జరిగిపోతున్నాయి. ఆభరణాలు, బట్టల దుకాణాల్లో పెళ్లిసందడి మొదలైంది. మరోవైపు హంగామా... ఆర్భాటాలు... మూడుముళ్ల బంధం మూడు తరాలు చెప్పుకునే విధంగా ఖర్చుకు వెనుకాడడం లేదు. ఎట్రాక్షన్ కోసం పాత కాలపు సంప్రదాయాలను చూపుతున్నారు. ప్రత్యేకతను చాటుకోవడానికి వివాహ వేడుకల్లో కొత్తకొత్త అంశాలు చేరుస్తున్నారు. వెడ్డింగ్ కార్డు నుంచి భోజనాల ప్లేట్ల వరకు ఏకోఫ్రెండ్లీని జత చేస్తున్నారు. ఇక భారీ సెట్టింగ్‌లు... డ్యాన్స్‌లు.... సంగీతం... అతిథులకు పోటీలు.... పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు పెళ్లిని ఆరురోజుల పాటు జరిపించేవారు. ఇప్పుడు అర రోజుకు పరిమితం చేశారు. ఆకాశమంత పందిరి వేసి పెళ్లికొడుకు బంధువులు ఇరువురు ఒకేచోట ఏదో ఒక ఫంక్షన్ హాల్‌లో పెళ్లిళ్లను మాత్రం అరరోజులోనే పూర్తి చేస్తున్నారు. గతంలో పెళ్లి ఉందంటే బంధుమిత్రులందరూ కలిసి వారం రోజుల పాటు ఇంట్లో సందడి చేస్తూ అందరు కలిసి వంటలు చేయడం వంట వాళ్లు వస్తే వారికి సహాయం చేయడం జరిగేది. కానీ ఇప్పుడు అంతా క్యాటరింగ్ పద్ధతే వచ్చింది.

ముహూర్తాల మాఘమాసం...

మాఘమాసం ముహూర్తాల మాసంగా చెప్పుకోవచ్చు. చంద్రమానం ప్రకారం 11వ మాసంగా మాఘమాసం మొదలవుతుంది. కార్తీక మాసంలో దీపారాధాన ఎంత ప్రాముఖ్యత ఉంటుందో మాఘమాసంలో స్నానాలకు అంత ప్రాధాన్యం ఉంటుంది. సూర్యభగవానుడికి పూజలు చేయడం విశిష్టమైంది. అంతేకాకుండా మాఘమాసంలో రథసప్తమి, శ్రీపంచమి, వరుణషష్టి, భీష్మాష్టమి, భీష్మా ఏకాదశి, పూర్ణిమతో పాటు పలు దివ్యమైన ముహూర్తాలు ఉన్నాయి. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో వధూవరుల జన్మ నక్షత్ర బలం ఆధారంగా ముహూర్తాలు ఎక్కువగానే ఉన్నాయి.

ఫిబ్రవరిలో 2, 6, 7, 8, 12, 13, 14, 15, 16, 20, 22, 23

మార్చి మాసంలో 1, 2, 6, 7, 12, 14, 15, 16,

ఏప్రిల్‌లో 9, 10, 11, 12, 13, 16, 18, 20, 23 (29, 30, వైశాఖం)

మేలో 1, 7, 8, 9, 10, 11, 14, 15, 16, 17, 18, 21, 22, 23 (28 జ్యేష్టమాసం) తేదీలో మంచి ముహూర్తాలు ఉన్నాయి.

# ఫిబ్రవరి 7 న హైదరాబాదులో వేల గొంతులు లక్ష డప్పుల లాంగ్ మార్చ్ విజయవంతం చెయ్యాలి



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్:**

మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నుండి అంబేద్కర్ స్టార్చ్ దాకా వీధుల నుండి డప్పు కళా ప్రదర్శన చేస్తూ వివిధ గ్రామాల డప్పు కళాకారులతో మహా ర్యాలీ నిర్వహించారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతుల'తో మాదిగ ల మహత్తర సాంస్కృతిక ప్రదర్శన చేయబోతున్నామన్నారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ మరియు ఇతర ఎస్సీ కులాల కు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో లక్ష డప్పుల 'లాంగ్ మార్చ్'జరగబోతున్నదని ఇది ప్రపంచచరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక ఉద్యమం అని అందుకు మాదిగలు ఇతర ఎస్సీ కులాలు డప్పులు,ఇతర వాయుద్యాలతో సిద్ధం కావాలని పిలిపిస్తామని ముప్పై ఏండ్లుగా సామాజిక న్యాయం కోసం మాదిగలు చేస్తున్న పోరాటానికి అన్ని కులాలు తమ సంఘీభావం ప్రకటించడమే కాకుండా పాలుపంచుకుంటున్నాయని ఇకనైనా స్వార్థపరుల మాటలు నమ్మకుండా ఫిబ్రవరి 7 లోగా ప్రభుత్వం వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కై ఫిబ్రవరి7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షడప్పులు తో భూమి ఆకాశం దద్దరిల్లేలా ప్రపంచానికే మాదిగల గోడు వినబడేలా మహత్తర ప్రదర్శన జరగబోతోందని గుర్తు చేస్తూ అందుకు మాదిగలు ఇతర కులాలు సిద్ధం కావాలని ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జి కళామండలి నిర్వాహకులు రామంచ భరత్ పాల్గొన్నారు జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య, మండల అధ్యక్షులు బర్ల తిరుపతి, పాల రాజేశం, జూపాక ఉమామహేశ్వర్, సిరికొండ కొమురయ్య, కనుకుంట్ల అజయ్, మొగిలి తిరుపతి, కన్నూరి రాజయ్య, ఇనుగాలా రాములు,తూండ్ల మధునయ్య,రాజేశం,కండె శ్రీశైలం, ఎండి రజాక్, పుల్లూరి సాగర్, పుల్లూరి రాజయ్య, మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దంతనపల్లి స్వామి, మంథని రామస్వామి, తూడ్ల రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా మా శెట్టి లక్ష్మణ్..

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -02(అక్షరం న్యూస్ )**



ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య అధ్యక్షునిగా మా శెట్టి లక్ష్మణ్ ను మండల ఆర్య వైశ్యులు ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా కూర సంతోష్, ఉపాధ్యక్షులుగా గందె చంద్రం బండారి సత్తయ్య ఉప్పల చంద్రం, కోశాధికారిగా కొండాపూర్ శ్రీనివాస్ మురికి వెంకటేశం, కార్యదర్శులుగా కూర నగేష్ ముస్తాబాద్ గరిపెల్లి రమేష్ నామాపూర్, పప్పుల శ్రీకాంత్ ముస్తాబాద్, కోటగిరి సతీష్ చీకోడ్ , భాస్కర్ పోతుగల్, భద్రయ్య మొఊాయిపల్లె, గౌరవ సభ్యులుగా కూర బిక్షపతి, చంద విజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మాచెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికల సహకరించిన మండల ఆర్యవైశ్య సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సభ్యులను మండల సంఘ సభ్యులు అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస..

### కాపా సుధాకర్ , కటికి కిరణ్ కుమార్

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /తల్లాడ 2 (అక్షరంన్యూస్)**





ఖమ్మం : మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

## లక్షల డప్పులు వేల గొంతుల వాల్ పోస్టర్ రిలీజ్.

**సుల్తానాబాద్ (పెద్దపల్లి జిల్లా)ఫిబ్రవరి 2, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండ థామస్ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్షల డప్పులు, వేల గొంతులు, వాల్ పోస్టర్ రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా థామస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పుల వేల గొంతులు మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన ఉదయం11గంటలకు ర్యాలీ ప్రారంభమై ఎల్బి స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు సాగే ప్రదర్శనను విజయవంతం చేయడానికి తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగ ఉపకులాలు మాదిగ కుల బంధువులు డప్పులు కొడుతూ హైదరాబాదు లో మాదిగల సత్తా చాటేందుకు డప్పు కళా నాయకులు తరలిరావాలని థామస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తిప్పారపు లక్ష్మణ్ ఎం.ఎస్ పి మండల అధ్యక్షులు కనకం శంకర్ సీనియర్ నాయకులు క్యా దాసి చంద్రమౌళి ఎనగందుల నాంపల్లి, దాసరి సంపత్ ఆరేపల్లి రాహుల్ మాణిక్ బాయ్ రాములు అంజయ్య చంద్రయ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు



## పుట్టినరోజు సందర్భంగా 100 మొక్కలు నాటిన తల్లిదండ్రులు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 02(అక్షరం న్యూస్)**

ఓదెల గ్రామానికి చెందిన కుమారులైన అనిల్ కుమార్ అనుష కుమారుడు రుద్రాణిశ ఫస్ట్ పుట్టినరోజు సందర్భంగా వంద మొక్కలు తన సొంత ఖర్చుతో కొని నాటారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బోడ కుంటి కుమార్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేష్ మరియు పలువురు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన కాపా సుధాకర్, కటిక కిరణ్...





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కటిక కిరణ్ కుమార్ కలిశారు. ఆదివారం వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో భట్టి విక్రమార్క సోదరిని వర్ధంతికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాపా సుధాకర్, కటిక కిరణ్ కుమార్ కార్యక్రమానికి హాజరై ఆయన స్థూపము వద్ద నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎంతో కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జమాల్, బుచ్చిబాబు, దుగ్గిదేవర కృష్ణయ్య, పాపారావు తదితరులు ఉన్నారు.

## జగత్ విజేత టీం ఇండియాకుమంత్రి పొంగులేటి అభినందనలు..

### ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

## హాలో మైరా...అదిగో పిచ్చుక...







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

హాలో మైరా... ఏం చేస్తున్నావ్ రా.... నానిని పిలువు....అదిగో పిచ్చుక... రమ్మను... రమ్మను అంటూ... తన మనుమరాలతో సరదాగా కాలక్షేపం చేశారు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... నిత్యం బిజీ బిజీ గా గడిపే ఆయన నిన్న అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటన ముగించుకొని సత్తుపల్లి నుంచి వైరా పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురంలో కాసేపు ఆగారు... అక్కడే ఉన్న తన మనవరాలు మైరాను ఎత్తుకుని ముచ్చట్లు చెప్పారు... ఏం అయింది అమ్మ అబ్బు అయిందా .... ఊచ్ పోదామా అంటూ పాప తో ఆడుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కాసేపు ముచ్చటించారు.

## వారసంత కు వచ్చే వారి దాహర్తి తీర్చడానికి చలి వేంద్రం ఏర్పటు చేసిన పల్లె సత్యం గౌడ్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఫిబ్రవరి -02(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రం లో జరిగే వారసంత కు వచ్చే కూర గాయాలు అమ్ముకునే రైతులు, అటు వినియోగ దారులు. వస్తున్న వేసవి దృష్టిలో పెట్టుకొని. వినూత్న ఆలోచన చేసాడు. స్థానిక మాజీ వార్డు సభ్యుడు పల్లె సత్యం గౌడ్ .వార . సంత కు వచ్చే వారి దాహర్తి తీర్చడానికి. చలివేంద్రం ఏర్పటు చేసాడు.. ఆదివారం స్థానిక ఎస్ ఐ, గణేష్ ముస్తాబాద్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి స్థానిక చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆభినందయమని ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ అన్నారు

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ప్రతి ఆదివారం పరిసర గ్రామాల నుంచి ముస్తాబాద్ పట్టణానికి వారసంత సందర్భంగా వివిధ పనుల కోసం ప్రజలు వస్తుంటారని, వారి దాహార్తిని తీర్చడానికి ఇలాంటి ఏర్పటు ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా కోప్షన్ సర్వర్ పాషా గూడూరు భరత్, బాల సాని శ్రీనివాస్, చిట్టీనేని శ్రీనివాస్ రావు, మల్లారపు సంతోష్ రెడ్డి, మెంగని మనోహర్, మామిండ్ల ఆంజనేయులు, శీలం స్వామి తుమ్మ రాజేందర్,సద్ది మధు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మోడీ ప్రభుత్వ బడ్జెట్లో కార్మిక వర్గానికి మొండిచేయి

**-కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి**

**-బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):**



కేంద్ర మోడీ ప్రభుత్వ 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో దేశ కార్మిక వర్గానికి మొండి చెయ్యి చూపిందని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా వెంగళ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావడానికి అనేక సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాల్సిన తరుణంలో ఈ బడ్జెట్లో కేటాయింపులు కేటాయించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఉన్న భవన నిర్మాణ కార్మిక 1996 చట్టం లో అనేక సంక్షేమ పథకాలకు నిధుల కేటాయింపు లేక నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికులు లబ్ధి పొందలేకపోతున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లుగా ఉన్న ఐసిడిఎస్, ఎన్ ఆర్ హెచ్ ఎం సర్వ శిక్ష అభియాన్ లలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులకు కూడ నిధులు కేటాయించలేదని ఫలితంగా పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం లాంటి కనీస వసతులు పొందలేకపోతన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడ్ లకు ఊతం ఇచ్చే విధంగా కార్పొరేట్ శక్తులకు మరోసారి మోడీ ప్రభుత్వం అండగా నిలబడ్డదని దుయ్యబట్టరు. ఉద్యోగ కార్మికులు సంఘటితమై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీపీ నాయక్..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు భూక్య భద్రు నాయక్ సోదరి శిరీష, విజయ్ కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీపీ నాయక్. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీం బిపి నాయక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సానుకూలంగా మంత్రి పొంగులేటి..

## జర్నలిస్టుల సాధకబాధకాలు తెలుసు
## జుజూబీ మాటలు నేను చెప్పను..
## ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా..
## ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
## కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు..







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా... నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్ గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసి వినతిపత్రం ఇచ్చిన జర్నలిస్టులతో మంత్రి చర్చించారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు... వాళ్ల సాధక బాధకాలు నాకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి.. కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృధా కావద్దని.. ఆ దిశగానే నా ప్రయత్నం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎలా వీలైతే అలా... నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటివాటిని పట్టించుకోను, కాని జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధి తో వున్నానని స్పష్టం చేసారు కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దాం అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు%ఎ%6 బ్యూరో సయ్యద్ ఖదీర్, నవ తెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ 9 బ్యూరో నారాయణ, టీవీ 5 బ్యూరో నాగేశ్వర్ రావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియా టుడే బ్యూరో సంజీవరావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, 6టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్ రావు, మహా టివి రామకృష్ణ, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లాహ్, అర్షీన్ , వీ5 కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్ మూర్తి, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, లక్ష్మణ్, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన..రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

## ఇటీవల మరణించిన కాసాని కుటుంబ సభ్యులను పరామర్శించిన కొత్వాల









**భద్రాద్రి కొత్తగూడెంయ/ పాల్వంచ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

సుజాతనగర్ మండలంలో ఆదివారం లిరాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, %ఐజమీూ% చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావులి విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల మరణించిన లి%జూవీ% రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్యలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్‌లి తోపాటు లికుమార్తె జ్యోతి, కోడలు పావని, %జూవీ% మండల కార్యదర్శి వీర్ల రమేష్, మాజీ సర్పంచ్ భాస్కర్ రావులి లు పాల్గొన్నారు. కోమటిపల్లి మాజీ సర్పంచ్ భూక్యా శోభన్ తండ్రి భూక్యా చందర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా లికొత్వాలలి తోపాటు చింతలపూడి ఆయనను పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లో కాంగ్రెస్ నాయకులు బానోత్ జేత్ రాంలి ఇటీవల మరణించగా, ఆదివారం ఆయన దశదినకర్మల సందర్భంగా లికొత్వాలలి పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ నాయకులు బానోత్ కోటేష్, వార్డు సభ్యులు వాకుడోత్ తులసీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శివలి, తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయ స్టాప్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ..




## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విక్రమార్క చేతుల మీదగా సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యాలయ స్టాప్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈరోజు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గారి డిప్యూటీ సీఎం పర్యటనలో భాగంగా వైరా మండలం స్థానాల లక్ష్మి పురంలో పర్యటించిన నేపథ్యంలో భాగంగా ఈరోజు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయలకు సంబంధించిన ఉద్యోగస్తుల అధ్వర్యంలో నడుస్తున్నటువంటి స్టాఫ్ అసోసియేషన్ యొక్క సంఘానికి సంబంధించిన క్యాలెండర్ ని రాష్ట్ర డిప్యూటీ సీఎం,వైరా ఎమ్మెల్యే సమక్షంలో రాష్ట్ర జిల్లా స్థాయి పెద్దలందరి సమక్షంలోని వారి యొక్క క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి అధికారి , సీనియర్ నాయకులు ప్రసాద్ , డి సత్యం , సుజన్ కుమార్ , నర్సింగ్ రావు , టీ నగేష్ , ప్రవీణ్ కుమార్ , పి నరేష్ , ఇతర సంఘ సభ్యులు మరియు ఉద్యోగస్తుల తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

## రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల...



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, %ఐజమీూ% చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుఅన్నారు.

శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు లికొత్వాలలి స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్లక్ష్యంలి చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా

కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, బిజెపి కి తగినబుద్ధి చెప్తారని లికొత్వాలలి అన్నారు.

# వైరా బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీలో..లక్ష డప్పులు - వేల గొంతుకలు కార్యక్రమ గోడ పత్రిక ఆవిష్కరణ..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

ఈనెల ఏడో తేదీ హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణలో భాగంగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు- వేల గొంతుకలు కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ వారు ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు.. ఎస్సీ వర్గీకరణను వెంటనే చేయాలని.. మందకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలంటూ ఓరెత్తిన నినాదాలు చేశారు.. బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ అంతా గత పది రోజులుగా ప్రతి ఒక్కరూ డప్పు చేతబూని డప్పు శబ్దాలతో కాలనీవాసులను చైతన్య పరుస్తున్నారు.. యువకులు పెద్దలు అనే తారతమ్యం లేకుండా సమిష్టిగా ఫిబ్రవరి 7 హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణ రూపొందించి కాలనీ నుండి పెద్ద ఎత్తున జన సమీకరణకు సిద్ధమయ్యారు.. మూడు బస్సులు, పలు వాహనాల ద్వారా లక్ష డప్పులు- వేల గొంతులు కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు..

# కావాలనే తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం....

## మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి ఆవేదన.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / ఫిబ్రవరి 2 / అక్షరం న్యూస్ :-**

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన బడ్జెట్ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని సేవా రత్న అవార్డు గ్రహీత, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ విదేశా సత్సంబంధాల విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న చొరవను, రాష్ట్ర అభివృద్ధికి తెస్తున్న పెట్టుబడులను ఓర్వలేక నేటి బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిందని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అనేక ప్రతిపాదనలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రం దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిని పెట్టారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న గడుగు గంగాధర్



**మద్నూర్ /ఫిబ్రవరి 02 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం పిట్లం మండలం కిష్టాపూర్ తండాలో గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. కిష్టాపూర్ గ్రామస్థులు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ గ్రామానికి రావడం తో గ్రామస్థులు స్వాగతం పలికారు. గడుగు గంగాధర్ కు తండాలో నూతన గృహ ప్రవేశం కుటుంబ సభ్యులు శాలువా పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. గడుగు గంగాధర్ తండాలో ఉన్నటువంటి రైతులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో సుభాష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జగత్ విజేత టీం ఇండియాకు తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ అభినందనలు.

## ఫైనల్లో త్రిష ప్రదర్శన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంస..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ తల్లాడ 2 (అక్షరంన్యూస్)**

మహిళల అండర్-19 టీ ట్వంటీ వరల్డ్ కప్ పోటీల్లో సౌత్ ఆఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి జగత్ విజేతగా నిలిచిన మహిళల భారత జట్టుకు తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఫైనల్ మ్యాచ్ లోనూ అటు బ్యాటింగ్ .... ఇటు బౌలింగ్ లో రాణించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన భద్రాచలం క్రీడాకారిణి గొంగడి త్రిషను తన తరుపున తెలంగాణ ప్రభుత్వం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గర్వకారణమని ప్రశంసించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం

## అభివృద్ధి పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి పనులను ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పరిశీలించారు. ఇందిరమ్మ రాజ్యం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలోని చారిత్రాత్మకమైన ఈ దేవాలయానికి వచ్చేటువంటి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక దృష్టి సారించారు.

ఇందులో భాగంగా మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో అభిషేక మండపం, కళ్యాణ మండపం, వేదిక, కాటేజీలు, టాయిలెట్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ ప్రతి కట్టడాన్ని నిశితంగా పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన పనులు గురించి ఆరా తీశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం, పీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## నగదు రహిత వైద్యం కోసం ఉప ముఖ్య మంత్రి కి ప్రాతినిధ్యం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా 2 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య నాయకత్వములో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ని వైరా లో కలసి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ నుండి ఒక శాతం అమౌంట్ ను మినహాయించి దానికి కొంత ప్రభుత్వ నిధులు కేటాయించి జీ ఓ నం186 ననుసరించి రాష్ట్ర స్థాయి లో ఒక ట్రస్టు ఏర్పాటు చేసి రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలని విజ్ఞాపన పత్రం అందించారు.అదేవిధంగా పెండింగ్ లో ఉన్న నాలుగు డీ ఆర్ లు వెంటనే విడుదల చేయాలని పీ.ఆర్.సి నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని విజ్ఞాపన పత్రం అందించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏస్.టీ.ఓ కార్యాలయం ఖమ్మంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులకు అందుబాటులో లేదని కావునా ఖమ్మం ఏస్.టీ.ఓ కార్యాలయాన్ని ఖమ్మం టౌన్ లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనం లోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యల్ని త్వరలోనే రాష్ట్ర స్థాయి లో చర్చించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా కౌన్సిలర్ చల్లా కృష్ణా రావు ,వైరా మండల కమిటీ అధ్యక్షులు పీ.సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య సూరి ,కోశాధికారి పెంటయ్య ,మండల కమిటీ సభ్యులు వాసు దాస్ ,సుబ్బయ్య , వలీజాన్ పాల్గొన్నారు.

## మద్యం మత్తులో, డ్యూటీ లో ఉన్న సెక్యూరిటీ గార్డుపై హెచ్.డీ కంపెనీ మేనేజర్ వాగ్వాదం

- గెట్ పాస్ లేని బులెరో నీ ఆపినందుకు..
- పీఓ కీ చేప్పి డ్యూటీ లేకుండా చేస్తానని భేదిరింపు..
- సెక్యూరిటీ రూమ్ లోకి వెళ్లి బీభత్సం..



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 02 అక్షరం న్యూస్:**

ఆర్జీ-3 పరిధిలోని ఎన్.బీ.ఎక్స్ పాట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఆర్జీ-3 పరిధిలోని ఓసి 1 విస్తరణ ప్రాజెక్టు లో ఓబి వెలికీ తీత పనులు నిర్వహిస్తున్న హెచ్డి క్యాంప్ మేనేజర్, మద్యం మత్తులో నానా హంగామా చేసిన ఘటన ఆదివారం ఉదయం షిఫ్ట్ లో చోటుచేసుకుంది.. ఉదయం షిఫ్ట్ లో ఎన్.బీ.ఎక్స్ పాట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్%ఃడ%పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్, ఎంహెచ్ 34 బీఆర్ 6870 నంబర్ గల బోలోరో వాహనాన్ని వెహికల్ పాస్ లేని కారణంగా లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదనీ తెలుపగా, మద్యం మత్తులో ఉన్న హెచ్డి క్యాంప్ మేనేజర్, డ్యూటీలో ఉన్న తనను దుర్భాషలాడుతూ, రూమ్ లోని ఇతర ఫైల్స్ కిందపడి వేసి, చైర్ నీ తన్ని విరగొట్టి నానా బీభత్సం సృష్టించాడని, నీవు ఉద్యోగం ఎలా చేస్తావో, పిఓ కి చెప్పి ఉద్యోగం తీపిస్తానని బెదిరింపులకు గురి చేసాడని సదరు సెక్యూరిటీ గార్డ్ ఆందోళన వ్యక్తం చేశాడు. నియమా నిబంధనలు పాటిస్తూ, సింగరేణి సంస్థకు చెందిన ఆస్తులు కాపాడెందుకు విదులు నిర్వహిస్తున్న తనను అకారణంగా, ఒక ప్రైవేటు సంస్థకు చెందిన మేనేజర్ బెదిరింపులు గురి చేసిన విషయాన్ని పీఓ, ఎస్ఎస్ఓ లకు తెలియజేశానని, బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న నాలాంటి సెక్యూరిటీ గార్డు లపై విచక్షణ మరిచి బెదిరింపులకు గురి చేసిన వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశాడు.

## మతం పేరుతో దేశంలో చిచ్చు పెడుతున్న

### బీజేపీ .. వై శ్రీకాంత్, వై విక్రమ్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

భారత దేశంలో మూడోవ సారి బిజెపి అధికారంలోకి రావడంతో మతల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు.ఆదివారం మంచికంటి పంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీకాంత్, విక్రమ్ మాట్లాడుతూఆర్ ఎస్ ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ , ఆర్ ఎస్ ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శించారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బీజేపీ కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని వెళ్ళాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు డి.వీరబాబు ,సిహెచ్ భద్రం, భుక్యా ఉపేంద్ర నాయక్, ఎస్ కె హుస్సేన్, ఏటా రాజేష్, మల్లికార్జున్ రెడ్డి, నకరేకంటి కుమారి, గుమ్మడి బిక్షం, ఎస్ కె బిబీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు మళ్ళీ మొండిచెయ్యి.. ఎం ఏ హకీం.



**మెదక్, నర్సాపూర్, ఫిబ్రవరి, 02( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో విలేకరుల సమావేశంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం ఏ హకీం మాట్లాడుతూ తెలంగాణ కు మొండిచెయ్యి చూపిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణా కు విభజన చట్టంలో రావలసిన నిధులు బయ్యారం స్టీల్ ప్లాంట్ హైదరాబాద్ నాగపూర్ కరీడార్ మెగా లెథర్ పార్క్ మెట్రో రైలు రెండో దశ నిధుల కేటాయింపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కు జాతీయ హెూదా ప్రత్యేక నిధుల కేటాయిపులో వివవక్ష చూపించింది అని తెలంగాణ బిజెపి లో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కుడా తెలంగాణ నిధులు రాబట్టడంలో విఫలమయ్యారు అని దీనికి నిరసనగా పీసీసీ ఆదేశానుసరం అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ వార్డ్ సభ్యులు ప్రసాద్, మొహమ్మద్ రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన గొంగడి త్రిష ను అభినందించిన .: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 2 / అక్షరం న్యూస్ -**

ఆదివారం మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగడి త్రిష కు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్ మరియు బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు గొంగడి త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలందరి తరఫున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ కు అన్యాయం...



మెదక్, నర్సాపూర్, ఫిబ్రవరి, 02( అక్షరం న్యూస్) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో కాంగ్రెస్ నాయకులు ఎండి అజీస్ సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణను అన్యాయం జరిగిందని రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం ట్రిపుల్ ఐటీ నవోదయ సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాం డ్ చేస్తున్నా బడ్జెట్ లో వాటి ప్రస్తావనే లేదన్నారు. తెలంగాణలో బీజేపీ నుంచి ఎనమీది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండగా రాష్ట్రానికి ఇచ్చింది మాత్రం ఏమీ లేదు అనిత్వరలో ఎన్నికలు జరిగే బిహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని ఎన్నికలుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదన్నారు. పదేళ్లుగా ప్రధాని మోడీ పేద మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ అన్యాయం చేశారని తెలిపారు.

## తెలంగాణకు వ్యవసాయ రంగానికి, మైనార్టీస్ కి మొండి చెయ్యి...

### రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి



**భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం / ఫిబ్రవరి 2 / అక్షరం న్యూస్ -**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 50.65 లక్షల కోట్లయితే తెలంగాణకు మరియు మైనార్టీ లకు మొండి చేయి చూపించడాన్ని బీహార్ రాష్ట్రం పై తల్లి ప్రేమ చూపించారని మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయపు పన్ను 12 లక్షలు సెక్షన్ 87 ఏ రిబేట్ పెంచుతూ 75000 చేయడం మధ్యతరగతికి కొంత ఊరాటం కలిగిందని అయితే మోడీ వచ్చిన 11 సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి అని మధ్యతరగతి పై చూపిన ప్రేమ అని చెప్తూ దేశ జనాభాలో 8.5 కోట్ల మంది 6.63% ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ఉన్నారని వీటిలో జీరో టాక్స్ పేయర్ ఐదు కోట్ల మంది ఉంటారని మధ్యతరగతి కేవలం 2.3% టాక్స్ పేయర్స్ ఉన్నారని ఆర్థిక మంత్రి 12 లక్షలు వరకు నో టాక్స్ చెప్తూ ఆనంద పడుతున్నారని. వ్యవసాయ రంగానికి మైక్రో మరియు చిన్న తరహా పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి తెలంగాణ రాష్ట్రానికి మరియు, మైనారిటీలకు మొండి చేయి చూపించారని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి.. జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ .




భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం /ఫిబ్రవరి 2 / అక్షరం న్యూస్ - ఫిబ్రవరి 03వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు కి ఘన నివాళులర్పించిన.. డిప్యూటీ సీఎం





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సోదరుడు స్వర్గీయ డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం. వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రం వద్ద మల్లు కుటుంబీకులైన తల్లిదండ్రులు తోపాటు తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు సమాధి వద్ద పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. అనంతరం స్వగ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్, శీలం వెంకట నర్సిరెడ్డి ,దొడ్డా పుల్లయ్య, ఏదునూరి సీతరాములు, పమ్మి అశోక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

# ఈనెల 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి..

**కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. ఈరోజు ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరిలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ ఏ పార్టీ అయినా అధికారంలోకి రాకముందు యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుంటున్నారే తప్ప యాదవులకు ఎప్పుడు న్యాయం చేయలేదని, యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకం ను



అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి, చివరికి మోసం చేస్తున్నారని మనం వాటిని భరించటం మనకు అలవాటైందని ముఖ్యంగా యాదవులు ఐక్యంగా నిలబడి సమస్యలకు పోరాటం చేయకపోవడం కూడా ఇందుకు ప్రధాన కారణం అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై యుద్ధాన్ని చేస్తామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరిమేకల నాగేశ్వరరావు, సోమనబోయిన లింగయ్య మారుతీ ఎట్టయ్య, పొదిలా సతీష్,గోనె వెంకటనారాయణ గజ్జి సూర్య నారాయణ, మెండెం వెంకటేశు గొల్లన వీరభద్రం, నాగన బోయిన నాగరాజు, మాలెపు కృష్ణయ్య, బుర్ర రాధాకృష్ణ, కాశయ్య బొల్లినేని నాగేశ్వరరావు, బట్టు మధు, మాగంటి చందర్ రావు, మాగంటి కేశవరావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో టీమిండియా ఘన విజయం పట్ల మాజీ ఎంపీ నామ హర్షం..

**గొంగిడి త్రిష ప్రతిభ తెలంగాణకు గర్వ కారణం.. మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

అండర్-19 మహిళల టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో టీమిండియా అద్భుతమైన విజయాన్ని సాధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. భారత్ యువ క్రికెటర్లు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభ, క్రీడాస్ఫూర్తి దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచిన ఉమ్మడి ఖమ్మం జిల్లా భద్రాచలం వాసి గొంగిడి త్రిష అద్భుతంగా రాణించిందని, ఫైనల్ మ్యాచ్ లో 3 వికెట్స్ తీయడం తో పాటు 44 పరుగులు చేసిన ఆమె ప్రదర్శన మన తెలంగాణకు గర్వకారణమని నామ నాగేశ్వరరావు ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, అంతర్జాతీయ స్థాయిలో భారత మహిళా క్రికెట్‌ను మరింత ఎదిగించేందుకు త్రిష వంటి యువ క్రీడాకారిణులు ప్రేరణగా నిలుస్తారని అభిప్రాయపడ్డారు. భారత యువ మహిళా జట్టు వరుసగా రెండోసారి అండర్-19 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకోవడం యువ క్రీడాకారిణుల అంకితభావం, కోచింగ్ స్టాఫ్ కృషి, బీసీసీఐ సహాయ సహకారాలు ప్రశంసనీయమని నామ పేర్కొన్నారు. ఈ ఘన



విజయం భారత క్రికెట్ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచిపోతుందని, మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు మరింతగా ముందుకు రావాలని సూచించారు. యువ క్రీడాకారిణులకు మెరుగైన వనరులు, శిక్షణ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.



# గోదావరిఖని చౌరస్తాలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా రాస్తారోకో





జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ దమ్ముంటే బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యులు రాజీనామా చేసి ప్రజా తీర్పు రండి.రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్‌లికేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా నిరసన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ పాల్గొని ప్రధాని చౌరస్తాలో గాంధీ విగ్రహం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాలలో వివక్షత చూపుతూ బడ్జెట్ కేటాయించకపోవడం ఆ రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేయడం బిజెపి పార్టీ నిరంకుశ ప్రజాస్వామ్య విరుద్ధంఒక బిజెపి పాలిత రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆ విషయాన్ని గుర్తుతెలిగాలి ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంకు తీవ్ర అన్యాయం చేశారు కేంద్రంలో గత రెండు పర్యాయములు అంటే పది సంవత్సరాలు రాష్ట్ర అధికారం ఉన్నప్పుడు యువజన హామీలు అమలు చేయక తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు ఇప్పుడు తెలంగాణ ప్రజలు మీరు ఈ రాష్ట్రాన్ని న్యాయం చేస్తారని ఎనిమిది స్థానాలు పార్లమెంటు స్థానాలు గెలిపిస్తే ఇప్పుడు కూడా విభజన హామీలు ఏ మాత్రం పట్టించుకోకుండా తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మేయర్ బంగి అనిల్ కుమార్ కాల్వ లింగస్వామి మహంకాళి స్వామి కొలిపాక సుజాత ఎండి ముస్తఫా మారెల్లి రాజిరెడ్డి సుతారి లక్ష్మణ్ బాబు బొమ్మక రాజేష్ చుక్కల శ్రీనివాస్ గట్ల రమేష్ పాత పెల్లి ఎల్లయ్య శంకర్ నాయక్ కొప్పుల శంకర్ పెద్దల్లి ప్రకాష్ తేజస్విని చుక్కల శ్రీనివాస్ గుండేటి రాజేష్ ఆసిఫ్ పాషా సింహాచలం గఫూర్ గద్దం శ్రీనివాస్ రాజ రెడ్డి అల్లి శంకర్ కుడుదల శివ శ్రీనివాస రెడ్డి దాసరి విజయ్ ఉదయ్ రాజ్ ఆడెపు రవి గుండేటి శంకర్ ఆవిద్ సత్యనారాయణ శాంతి తో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గోళ్లపాడులో స్వామివారి ప్రతిష్ఠ వేడుకకు..

## రూ. 50 వేలు పంపిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఆలయ కమిటీ బాధ్యులకు అందజేసినద కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ తన వంతుగా రూ. 20 వేలు ఇచ్చిన కొప్పుల**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం రూరల్: గోళ్ళపాడు గ్రామంలో శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత వే%శీ%కటేశ్వర స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల మూడవ తేదీన నిర్వహించనుండగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి.. అపార దైవ భక్తితో, ఆధ్యాత్మిక చింతనతో రూ. 50 వేలు పంపారు. ఈ మేరకు.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ఆలయ కమిటీ బాధ్యులకు ఆదివారం ఆ నగదును అందజేశారు. అలాగే.. తన వంతుగా రూ. 20 వేలను ఆ స్వామివారి సేవ కోసం అందజేసి.. తన భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్నారని.. అయినప్పటికీ తన ద్వారా స్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవం కోసం ఈ మేరకు నగదు పంపినట్లు తెలిపారు. ఆ దేవుడి కటాక్షం.. ప్రజలపై



సదా ఉండాలని.. ఈ దైవకార్యం ఫలప్రదం కావాలని ఎంపీ ఆకాంక్షించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పెద్దలు, ప్రజలు ఖమ్మం ఎంపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ ̆మిటీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి, కళ్లెం వెంకటరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మక్కా శేఖర్ గౌడ్, మద్ది కిషోర్ రెడ్డి, పోలేపల్లి మాజీ సర్పంచ్ కూర్మా రావు, తనగంపాడు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ శ్రీను, ఎం వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగా శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్, నాయకులు పాపా నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పంతులు నాయక్.. పలువురు కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళల్లో ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

**హుస్సేన్మియ వాగును పరిశీలించిన మాజీ సర్పంచ్ మదాసీ సతీష్**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్:**

రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ అన్నారు మండలంలోని పెద్దరాత్ పల్లి గ్రామంలో ఆదివారం హుసేన్మియ వాగును పరిశీలించారు హుసేన్ మియా వాగులో నీరు వస్తున్న సందర్భంలో పెద్దరాత్ పల్లి బ్రిడ్జి దాటి నీరు ప్రవహిస్తుండడంతో రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుందని వేసంగి పంటకు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు మరియు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ హుస్సేన్ మియా పరివాహక ప్రాంత రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఈరోజు వాగులో నీరు వస్తున్న సందర్భంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని పొలాలకు సాగునీరు విడుదల చేసిన రైతుల కోసం రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు రైతులకు సకాలంలో నీటిని అందించడం చాలా ఆనందంగా ఉందని కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# భక్తి శ్రద్ధలతో మార్కండేయ జయంతి వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 2 అక్షరం న్యూస్:**

భక్తి శ్రద్ధలతో మార్కండేయ జయంతి వేడుకలను మండలంలోని గంగారం గ్రామంలో పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు పద్మశాలి జెండా ఆవిష్కరణ చేసి భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాలవేసి పురోహితులచే అర్చన కార్యక్రమాలు నిర్వహించి శ్రీచక్రపూజ మొదలగు కార్యక్రమాలు మరియు భక్త మార్కండేయ మృత్యుంజయ హెూమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భజన బృందంచే భజన కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమంలో పద్మ బ్రాహ్మణ పూరోహిత సంఘం జిల్లా అధ్యక్షులు భీమని రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్,రాష్ట్ర నాయకులు గణేష్ పంతులు అంబదాస్, బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, పద్మశాలి సంఘం నాయకులు కాల్వ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, ఆడెపు శ్రీనివాస్, సబ్బని రాజమల్లు, చేరాల శంకర్,వొడ్నాల రాజయ్య, దిడ్డిమల్లేష్,పద్మశాలి గ్రామ శాఖ అధ్యక్షులు మరియు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను కలిసిన బాధావత్ సైదులు నాయక్..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/2 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కొనిజర్ల మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నేత బాధావత్ సైదులు నాయక్ కలిశారు. ఆదివారం వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో భట్టి విక్రమార్క సోదరిని వర్ధంతికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సైదులు నాయక్ కార్యక్రమానికి హాజరై ఆయన స్థూపము వద్ద నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎంతో కలిసి అభివృద్ధి సంక్షేమ పథకాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొనకంచి జోసెఫ్, యామల శ్రీకాంత్, పోతురాజు ప్రసాద్, పోతురాజు సురేష్ బాబు, గుడివాడ వెంకటేశ్వర్లు, చింతల రామలక్ష్మణ్, తదితరులు ఉన్నాయి.

# బీఆర్ఎస్ నాయకుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం... మాజీ ఎంపీ నామ

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**



సత్తుపల్లి మండలం మరియు టౌన్ బీఆర్ఎస్ నాయకులను ఎటువంటి కారణం లేకుండా పోలీసులు నిర్బంధించడం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆదివారం ఉదయం నుండి అనేకమంది నాయకులను హఠాత్తుగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నించే నేతలను అకారణంగా అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడం తగదన్నారు. ఇదే ధోరణి కొనసాగితే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని, నిర్బంధంలో ఉన్న నేతలను వెంటనే విడుదల చేయాలని మాజీ ఎంపీ నామ డిమాండ్ చేశారు.

# సంఘాల సమీకరణాల్లో సామాన్య మనిషి





**అక్షరం ప్రతినిధి, సుల్తానాబాద్, ఫిబ్రవరి 02.**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ.)**

కుల సమాజ సేవ పేరు తో మొదలై,కుల సంఘాలు గా స్థిరపడి,రాజకీయానికి కనెక్ట్ అయి, కుల సంఘాలు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి, ప్రతి మతం లో ఎన్నో తెగలు ఉన్నాయి. తెలివైనోడు ఆ తెగలను రెచ్చగొట్టి ఎదో అన్యాయం జరుగుతుందని సంఘం పెట్టి ఆ సంఘం పేరిట,తెగ లో ఉన్న ఓట్ల సంఖ్య తో బేరం కుదుర్చుకుని, నాయకుడయ్యే ఘటనలు కోకొల్లలు.నిజానికి కుల/తెగ సంఘాలు అంకితభావంతో సేవ చేస్తే పేదరికం అనేది వేదికినా ఉండదు.చాలా కొద్ది మంది మాత్రమే ఈ సంఘాల ద్వారా నిస్వార్థ, సేవలను అందిస్తున్నారు.ఇలా విచ్చలవిడిగా సంఘాల ఏర్పాటు పైగా వీటికి ప్రభుత్వ గుర్తింపు వెనుక కూడ పెద్ద రాజకీయమే ఉంది. గెలవాలంటే కుల మత సమీకరణాలు, గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఈ కుల/మత/తెగ గ్రూపులను పెంచి పోషించే మన ఓట్ల రాజకీయం,పై నుంచి కింది వరకు ఎటు చూసినా జనాల్ని తమ కంట్రోల్ లో ఉంచుకోవడం కోసమే ఈ తాంతాంగం అంతా,అందుకే పోటా పోటీలుగా సంఘాలు ఈ సంఘం వెనుక స్వార్థ ప్రయోజనమే ముఖ్య ఉద్దేశ్యం. సంఘం పెడితే అన్ని రకాలుగా లాభ పడవచ్చు, ముఖ్యంగా పరపతి కల్గిన నాయకుడిగా ఎదగొచ్చు,పైగా రాజకీయాలకు కనెక్ట్ అవ్వోచ్చు.ఇలా హస్తినలో లో వేసిన స్కెచ్ పల్లె పల్లె వరకు పాకి, కులాల పరంగా వాడలు వెలిసి,ఊర్లో ఉన్న ప్రతి కులానికి ఒక వాడ ఏర్పడి,ఆ వాడ లో ఓ సంఘం ఏర్పడి వెల్లి విరుస్తుంది అంటే అసలు సిసలైన రాజకీయం , విభజించి పాలించు అనే ఆంగ్లేయుడి పాలసీ ను అక్షరాలా అమలు చేస్తుంది ఇక్కడి నుంచే. దానికి లోతైన వేళ్ళు గా సంఘ వ్యవస్థ, సేవ తక్కువ, స్వార్థ రాజకీయం ఎక్కువ.దశాబ్దాలుగా సంఘ వ్యవస్థ పని చేస్తున్నా,సమస్యలు పెరగడమే కానీ తగ్గ ముఖం పట్టిన దాఖలాలు లేవు.అయినా, గుడ్డిగా కుల మత తెగ ల రాజకీయాలకు అలవాటు పడ్డ జనం. మేమె గొప్ప అనే మూర? ఆలోచనల్ని సజీవంగా ఉంచేందుకు మధ్య మధ్య లో ప్రముఖ నాయకులతో కార్యక్రమాలు నిర్వహిస్తూ, జనంలో తమ పట్టును బిగించే ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయి. వ్యవస్థ ఇలానే సాగుతుంది, ఇలాగే నడుస్తోంది. జనానికి కూడ ఇదే అలవాటై పోయింది. ఎక్కడెక్కడ రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయో అక్కడక్కడ వెనుకబాటుతనం, నిరక్షరాస్యత, నిండి ఉందనడానికి నిదర్శనాలు ఎన్నో ఉన్నాయి.తప్పులు, అవినీతి, కి నిలయంగా మారి వ్యక్తి కులాన్ని అడ్డుపెట్టుకుని, దోపిడీ చేస్తున్న వారెందరో సమాజంలో కనబడుతూనే ఉంటారు, వీరి పై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా సమీకరణాల లెక్కలు చూసుకుని మరీ అడుగులు వేసే రాజకీయ విధానంలో మార్పు రావాలి,అదెప్పుడు జరిగే పని కాధు.గెలుపోటములకు మూల స్తంభాలుగా కుల సంఘాలను పెంచి పోషిస్తున్నారు. సమాజం, వ్యవస్థ, వర్గాల్లో, తేగల్లో, కులాల్లో బలంగా విభజించబడి మార్పు అసాధ్యం అనే స్థాయికి చేరుకోవడం ఆశ్చర్యపరుస్తుంది.

స్వార్థ ప్రయోజనాల కోసం కమ్యూనిటీ ని ఫణంగా పెట్టి వ్యవస్థలో కీలకపాత్ర పోషించే రాజకీయం లో మార్పు రావాలంటే,జనాలు మేల్కొనాలి. రాజకీయ నీడ లో ఉన్నంత కాలం కుల / మత సంఘాలు/వెళ్ళి విరుస్తూనే ఉంటాయి.ఎదో ఒక రోజు జనం జాగృతమై,కుళ్ళిన ఈ వ్యవస్థను కూకటివేళ్ళతో విసిరి వేస్తారని, భ్రమ లో బతుకడం ఆపి , వ్యవస్థను మార్చే పద్ధతులను వేదాకాల్సిన అవసరం ఉంది.ఒక్కో కులంలో ఎన్నో సంఘాలు, పార్టీ పరంగా,కొలిచే దేవుళ్ళ పరంగా,వేసుకునే దుస్తుల పరంగా, భాష పరంగా, ఆచార వ్యవహారాల పరంగా చివరగా అంత్యక్రియల పరంగా గ్రూపులుగా విడగొట్టి సంఘంలో పట్టు బిగించి నాయకుడిగా చలామణి అయ్యే ఈ వ్యవస్థను మార్చడం కోసం విద్యావంతులే సైనికులుగా కొత్త విధానాల అమలుకు అడుగులు వేస్తారా, లేక సమాజం ఈ వ్యవస్ట లోనే తనను తాను ఇమడ్చుకుంటుందా అనే దానికి కాలమే జవాబు దారి కాబోతుంది.

## ఈనెల 4న జిల్లాస్థాయి పదవ తరగతి ప్రతిభ పరీక్షను జయప్రదం చేయండి ... ఏఐఎస్ఎఫ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : విద్యార్థులలో ప్రతిభని,సృజనాత్మక శక్తిని వెలికితీసే అందుకే పదవ తరగతి ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని ఫిబ్రవరి 4న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు.స్థానిక ఖమ్మం ఆదివారం నాడు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతిభా పరీక్షలు ఉపయోగపడతాయని, అన్నారు. ఉద్యమాలతో పాటు విద్యార్థులకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం వలన వారిలో ఉన్న సృజనాత్మకతను పరీక్షల పైన వారికున్న భయాందోళనలను తొలగించవచ్చు అన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ టాలెంట్ టెస్ట్ ను పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పేపర్ను రూపొందించామని ఆయన తెలిపారు. వారి సిలబస్ నుండే 100 మార్కులకు ఆల్ఫాబెట్ రూపంలో అన్ని సబ్జెక్టులు ఈ ప్రశ్న పత్రంలో ఉంటాయని విద్యార్థులకు చాలా ముఖ్యమైనటువంటి ప్రశ్నలను మాత్రమే ఈ పరీక్ష పత్రాల్లో ఇస్తామని విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అయన కోరారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎలాంటి రుసుము లేకుండా పరీక్ష నిర్వహించబడుతుంది అన్నారు.విద్యార్థులు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్స్.810614 6993- 9666680674-9398191241..ఈ కార్యక్రమంలో. జిల్లా సహాయ కార్యదర్శిలు శివ నాయక్,వంశీ, హరికృష్ణ రోహిత్. ప్రతాప్ గోపి రోహిత్ తదితరులు పాల్గొన్నారు...




## కార్మికులు ఎవరు కూడా అధైర్య పడదు మీ కుటుంబ సభ్యునిగా నీకు అండగా నేనున్నా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

### కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్ జి 1 జీఎం కి సూచించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం**

లిరామగుండం జీడీకే ఓసి 5 లో గత రెండు రోజుల క్రితం క్యాంటీన్ విషయమై తలెత్తిన సమస్యపై ఎమ్మెల్యే కి, సి ఎం ఎం డి కి ఫిర్యాదు చేసిన లెటర్ లో స్థానిక ఉన్న కార్మికులు సంతకాలు చేసినందుకు అధికారులు కార్మికులకు నోటీసులు జారీ చేయడం సరైంది కాదని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ అన్నారు.స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కి ఫిర్యాదు చేస్తారా అంటూ నాయకులు పలువురు కార్మికులపై చర్యలు తీసుకుంటామని గని మేనేజ్మెంట్ బెదిరింపులకు పాల్పడుతుందని ఆదివారం ఐఎన్టియుసి నాయకులు జనగామ శ్రీనివాస్ గౌడ్, మరియు అరగంటి కృష్ణ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి కలిసి వినతి పత్రం ఇస్తూ వారి సమస్యని తెలియజేశారు ఆదివారం హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి ఆర్జీ 1 జీఎం తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని సూచించారు కార్మికుల ఆధులను గురి కావలసిన అవసరం లేదని కార్మికులకు ఇచ్చిన నోటీసులు వెంటనే రద్దు చేయాలని గని మేనేజ్మెంట్ ను ఆదేశించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ



**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 02 అక్షరం న్యూస్**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి డిస్ట్రిక్ట్ చైర్మన్ కావేటి రాజగోపాల్ సుధ తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా పాలకుర్తి కి చెందిన నిరుపేద మహిళ మాదాసు శివాని రాజకుమార్ జీవనోపాధి కొరకు ఒక కుట్టు మెషిన్ ఆదివారం అందజేశారు భూంనగర్ లోని వారి ఇంటిలో జరిగిన ఈ కార్యక్రమం లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కావేటి రాజగోపాల్ సుధా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు డివిఎస్ మూర్తి పంపాటి శ్రీకాంత్ రేకులపల్లి శశాంక జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ దయా అరుణ తదితరులు పాల్గొన్నారు

## రామగుండం రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు..

### నేడు శ్రీ మయి కన్వెన్షన్ లో ప్రారంభ వేడుకలు




**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం రిక్రియేషన్ క్లబ్ పేరుపై కొత్త క్లబ్ ఏర్పాటు చేశారు. పెద్దపల్లి మంథని మంచిర్యాల తదితర పట్టణాలలో ఉన్న క్లబ్బుల మాదిరిగా రామగుండం రిక్రియేషన్ క్లబ్ కొత్త గా ఏర్పాటు అయింది. ఈ క్లబ్ కు అధ్యక్షుడిగా బల్మూరి అమరేంద్రరావు ఉపాధ్యక్షులుగా విక్రమ సింహారావు ప్రధాన కార్యదర్శిగా మంతెన శ్రీనివాస్ కోశాధికారిగా అశోక్ రావు కల్చరల్ కార్యదర్శిగా తిరుపతిరెడ్డి ఇతర కార్యవర్గం 21 మందితో ఏర్పాటయింది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం ఏర్పడి ఇప్పటివరకు రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు కాలేదు. ఎన్ టి పి సి సింగరేణి కేశవ రామ్ సిమెంట్ ఫ్యాక్టరీలో మాత్రమే రిక్రియేషన్ క్లబ్బులు ఉన్నాయి. అధికారులకు కార్మికులకు వేరువేరుగా క్లబ్బులు ఏర్పాటు చేసుకున్నారు. 1980లోనే ఎఫ్సీఐలో లయన్స్ క్లబ్ ఏర్పడింది. ఆ తర్వాత స్వచ్ఛంద సంస్థలు అనేకం వచ్చాయి మొట్టమొదటిసారిగా రామగుండంలో రిక్రియేషన్ క్లబ్ ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవ వేడుకను ఈనెల 3న కాశి పల్లి లోని శ్రీ మై కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ హాజరవుతున్నారు. మానవతా విలువలు పెంపొందిస్తూ పేదవారికి సహాయ సహకారాలు అందిస్తూ క్లబ్ సభ్యుల మధ్య స్నేహ భావం పెంపొందించడానికి ఈ క్లబ్ రూపొందించామని క్లబ్ వైస్ ప్రెసిడెంట్ విక్రమసింహారావు తెలిపారు. ప్రారంభోత్సవ వేడుక సందర్భంగా 40 మంది బాలికలకు పుస్తకాలు నోట్బుక్లు డైరీలు పంపిణీ చేయనున్నారు. ఆరుగురు పేద బాలికలకు సైకిల్స్ పంపిణీ చేస్తున్నారు ప్రారంభోత్సవ వేడుకలు సంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు రామగుండం రిక్రియేషన్ క్లబ్ లో అన్ని వర్గాల నుంచి సభ్యత్వం ఇచ్చారు. క్లబ్ కు ఒక బైలాస్ ఏర్పాటు చేశామని బైలాస్ ప్రకారమే అన్ని కార్యక్రమాలు జరుగుతాయని సభ్యత్వ సేకరణ కూడా అలాగే ఉంటుందని విక్రమసింహారావు చెప్పారు ఇప్పటికీ దాదాపు 140 మంది సభ్యులుగా చేరారని ఆయన తెలిపారు. క్లబ్ కార్యకలాపాలన్నీ పారదర్శకంగా ఉంటాయని వివరించారు.




## ఆకెనపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ...

### ఆకెనపల్లి గ్రామ 50 మంది యువతకు టి-షర్ట్ పంపిణీ చేసిన:- గాదె సుధాకర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లిఆకెనపల్లి గ్రామానికి చెందిన సుమారుగా 50 మంది యువకులకు వాలీబాల్ ఆడటం కోసం టి షర్ట్ లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని గాదె సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారంఅంతర్గాం మండలంలి మండలం లోని ఆకెనపల్లి గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ ఆయన ప్రారంభించారు. సందర్భంగా యువత ను ప్రోత్సహించడానికి , యువకులు చెడు మార్గంలో ప్రయాణించకుండా ఆటల వైపు యువకులు వెళ్లే విధంగా , ఆటల వలన యువకులకు వచ్చే గుర్తింపును వివరిస్తూ, ఆటల వలన యువత దృఢమైన నిర్ణయాలు తీసుకుంటారు అని యువత ఆరోగ్యంగా ఉండడానికి కూడా ఆటలు చాలా ఉపయోగకరమైనవి అంతేకాకుండా యువకులు మంచి ఆటలు ఆడటం వలన యువత దృఢంగా ఉంటారని గాదె సుధాకర్ తెలిపారు. భవిష్యత్తులో మీకు ఇంకా ఎలాంటి అవసరం ఉన్న నన్ను కలువండి , మన ఆకెనపల్లి గ్రామ అభివృద్ధి కోసం మనం అందరం కలిసి పని చేద్దాం అని యువకులకు అండగా నేను ఉంటా గాదె సుధాకర్ భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆకెనపల్లి గ్రామ యువకులు గాదె సుధాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అడ్లూరి బాణయ్య,టీ షార్ట్స్ స్పాన్సర్ గాదె సుధాకర్, మాజీ సర్పంచ్ గంగాధరి శ్రీను, ఆర్గనైజర్ సామల కుమార్,ఆగ్గి భుమేష్, సామల హరీష్,అడ్లూరి కర్ణాకర్,మాజీ సర్పంచ్ ముక్కెర శ్రీను, మద్రి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లు మదుపు చేస్తేనే లాభాలు



'ఆర్థిక లక్ష్యాలను సాధించాలంటే తప్పని సరిగా పెట్టుబడులు పెట్టాల్సిందే. ఎంత మొత్తంతో మదుపు ప్రారంభిస్తున్నామన్నది కాదు..ఎన్నాళ్లు కొనసాగిస్తున్నా మన్నదే ప్రధానం. స్వల్పకాలంలో మార్కెట్ దిద్దుబాట్లను పట్టించుకోవద్దు' అని సూచిస్తున్నారు ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఎ.బాలసుబ్రమణియన్. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల తీరుతెన్నులు, మదుపరులు ఏం చేయాలన్న విషయాలపై ఆయన ఇస్తున్న సూచనలు 'సిరి' పాఠకుల కోసం.. భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు మెరుగ్గా ఉంటోంది. కంపెనీల ఆదాయాలు బలంగా కొనసాగుతూనే ఉన్నాయి. మార్కెట్‌కు ఇవి మూలాధారాలు. అందుకే, ప్రస్తుతం సూచీల్లో వృద్ధి కనిపిస్తోంది. ఈక్విటీల్లోకి దేశీయ పెట్టుబడిదారుల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. వీటికి అంతర్జాతీయ పెట్టుబడులూ కలుస్తున్నాయి. రాబోయే కాలంలో కొంత అస్థిరత కనిపించే అవకాశాలను తోసిపుచ్చలేం. కానీ, ఇది అంత ప్రతికూల ప్రభావాన్ని చూపకపోవచ్చు.ఈ స్థాయిలోనూ మార్కెట్‌లో మదుపరులు పెట్టుబడి పెట్టేందుకు మంచి తరుణమేనా?మార్కెట్‌లో ఎప్పుడు పెట్టుబడి పెడుతున్నామన్నది ముఖ్యం కాదు. ఎంత సమయం కొనసాగుతున్నామన్నదే ఎప్పుడూ విజయాన్ని అందిస్తుంది. మార్కెట్ ఎప్పుడూ కొన్ని దశల్లో ఉంటుంది. పతనం, వృద్ధి అనేది ఇక్కడ సర్వసాధారణం. కనీసం 5 ఏళ్లకు మించి పెట్టుబడులు కొనసాగించాలి. 10 ఏళ్ల దీర్ఘకాలానికి మదుపు చేసినప్పుడే మంచి లాభాలు ఆర్జించేందుకు అవకాశాలు అధికంగా ఉంటాయన్న సంగతిని మదుపరులు గుర్తుంచుకోవాలి. భారతీయ ఆర్థిక వ్యవస్థ బలమైన మూలాల్ని మర్చిపోవద్దు. దీర్ఘకాలిక పెట్టుబడుల్లో ఈక్విటీలు ఎప్పుడూ ప్రత్యేకమే. పెట్టుబడిదారులు స్వల్పకాలిక లాభాల కోసం చూడకుండా, సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగినప్పుడే మంచి ఫలితాలు అందుకోవచ్చు.ప్రస్తుత భౌగోళిక, రాజకీయ పరిస్థితులు మార్కెట్‌ను ఏ మేరకు ప్రభావితం చేసే అవకాశాలున్నాయి?ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు ఎప్పుడూ భౌగోళిక, ఆర్థిక అస్థిరతలు ప్రమాదంగానే ఉంటాయి. స్థానికంగా మాత్రమే ప్రభావం చూపే అంశాలకు మార్కెట్లు పెద్దగా స్పందించవు. వీటి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. కొన్ని పరిస్థితుల్లో సూచీల్లో దిద్దుబాటు కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు పెట్టుబడి అవకాశాన్ని మార్కెట్ ఇచ్చిందని గమనించాలి.మ్యూచువల్ ఫండ్ సంస్థల నిర్వహణలో ఉన్న ఆస్తుల విలువ (ఏయూఎం) దాదాపు రూ.50లక్షల కోట్లకు చేరింది. దీన్ని మీరు ఎలా చూస్తున్నారు? దీర్ఘకాలంలో సంపదను సృష్టించేందుకు మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులు ఒక మంచి మార్గమని మదుపరులు విశ్వసిస్తున్నారు. ఈక్విటీ మార్కెట్లో స్థిరంగా వృద్ధి, వడ్డీ రేట్లు అనుకూలంగానే ఉండటం, మెరుగైన ఆర్థిక పరిస్థితులు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు అనుకూలంగా మారాయి. ప్రజలు లక్ష్య ఆధారిత పెట్టుబడుల వైపు చూస్తున్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారం వంటి స్థిరాదాయ పథకాలతో పోలిస్తే మ్యూచువల్ ఫండ్లు సానుకూల రాబడిని అందిస్తున్నాయి. భారతీయ మదుపరులు ఇటీవలి కాలంలోనే వీటిలో మదుపు చేయడం ప్రారంభించారు. దీంతో పెట్టుబడులు అధికంగా వస్తున్నాయి. కొన్నాళ్లపాటు ఇదే ధోరణి కొనసాగుతుందని నా అభిప్రాయం.మ్యూచువల్ ఫండ్ పథకాల్లో మదుపు చేసే వారికి 'సిప్' ఒక మంచి మార్గం. దీర్ఘకాలంలో సంపద సృష్టికి ఇది ఉపయోగపడుతుంది. మార్కెట్లు తగ్గుతున్నా, పెరుగుతున్నా.. ఎప్పుడూ పెట్టుబడులు కొనసాగించడానికి దీని ద్వారా వీలవుతుంది. ఇల్లు కొనుగోలు, పిల్లల చదువులు, భవిష్యత్తు ఆర్థిక ప్రణాళికలు ఇలా ఎన్నో లక్ష్యాల సాధనకు సిప్ ఉపయోగపడుతుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల్లో సగటు ప్రయోజనం అందిస్తుంది. ఒక ఆర్థిక లక్ష్యాన్ని నిర్ణయించుకోండి.. అందుకు కావాల్సిన మొత్తాన్ని సాధించేందుకు సరైన మొత్తాన్ని క్రమం తప్పకుండా, క్రమశిక్షణతో మదుపు చేయండి.మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేయాలని అనుకుంటున్న వారు కొంత మొత్తాన్ని నిష్క్రియాత్మక (ప్యాసివ్) పెట్టుబడికీ కేటాయిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ ధోరణి పెరుగుతోంది. మ్యూచువల్ ఫండ్లలో ప్రాథమికంగా పేర్కొనే వైవిధ్య పెట్టుబడుల్లో భాగంగా కొంత మొత్తాన్ని ఈ ఫండ్లకు కేటాయించాలి.మార్కెట్ వృద్ధి దశలో ఉన్నప్పుడు స్మాల్ క్యాప్ పథకాలు మంచి పనితీరును చూపిస్తుంటాయి. మార్కెట్ సెంటిమెంట్ కాస్త బలహీనపడినప్పుడు స్మాల్, మిడ్ క్యాప్‌లలో కొంత దిద్దుబాటు కనిపిస్తుంది. చిన్న, మిడ్ క్యాప్ కంపెనీలు కాలక్రమేణా పెద్ద సంస్థలుగా మారేందుకు అవకాశం ఉంటుంది. అందువల్ల స్మాల్ క్యాప్ విభాగం ముఖ్యమైనదే. అయినప్పటికీ మదుపరులు స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలి. నష్టభయం భరించే స్థాయిని బట్టి, వీటిని మారుస్తూ ఉండాలి. 100 శాతం ఈక్విటీ పోర్ట్‌ఫోలియోలో 25-30 శాతం వరకూ స్మాల్, మిడ్ క్యాప్‌లకు కేటాయించాలి. దీర్ఘకాలం మదుపు చేస్తామని భావించినప్పుడే ఈక్విటీల వైపు చూడాలి.సమీప కాలంలో ఏ రంగాలు బాగా రాణిస్తాయని అనుకుంటున్నారు? వేటికి దూరంగా ఉండాలి? దేశం మొత్తం మీద చూస్తే.. మౌలిక రంగంలో గణనీయమైన కార్యకలాపాలు చూస్తున్నాం. నిర్మాణ రంగంలోకి కొత్త కంపెనీలు వస్తున్నాయి. 'భారత్‌లో తయారీ' నినాదమూ కొన్ని రంగాలకు కలిసి వస్తోంది. ముఖ్యంగా ఆర్థిక సేవల రంగం (బీఎఫ్ఎస్ఐ), ఆటోమొబైల్, యంత్ర పరికర రంగాలు, స్థిరాస్తి కంపెనీలను పరిశీలించవచ్చు. ఒక్కో సమయంలో కొన్ని రంగాలు పరిమితంగా పనిచేస్తుంటాయి. కాని, వాటిని కాలానుగుణ మార్పుల్లో భాగంగానే భావించాలి. అంతేతప్ప అన్నింటినీ ఒకే విధంగా చూడకూడదు.

# బిజినెస్

## కొనసాగుతున్న బుల్ జోరు.. సరికొత్త గరిష్ఠాలకు మార్కెట్ సూచీలు..!



దేశీయ మార్కెట్ సూచీలు వారాంతపు ట్రేడింగ్‌ను లాభాలతో ప్రారంభించాయి. ఉదయం 9.20 సమయంలో సెన్సెక్స్ 296 పాయింట్లు పెరిగి 70810 వద్ద, నిఫ్టీ 91 పాయింట్లు పెరిగి 21,274 వద్ద ట్రేడవుతున్నాయి.దీంతో రెండు సూచీలు సరికొత్త గరిష్ఠాలకు చేరినట్లైంది. రూపాయి మారకం విలువ 83.03 వద్ద ట్రేడవుతోంది. ఆసియా-పసిఫిక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాల్లో ట్రేడవుతున్నాయి. అత్యధికంగా హాంకాంగ్ సూచీ 3.22, జపాన్ సూచీ 1.20శాతం విలువ పెరిగాయి. అమెరికా తరహాలో బ్రిటన్‌లోనూ వడ్డీరేట్లలో మార్పు చేయడం లేదని ఆ దేశ కేంద్ర బ్యాంక్ ప్రకటించింది. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థపై ఆందోళనలు పెరిగినా, కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించనున్నట్లు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ వెల్లడించింది. ప్రస్తుతం వడ్డీ రేట్లు 15 ఏళ్ల గరిష్ఠమైన 5.25 శాతంగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధం ముగిసేసరికి, అదానీ గ్రూప్ కంపెనీల వద్ద ఉన్న నగదు నిల్వలు గతేడాది తొలి ఆరు నెలలతో పోలిస్తే 13.7% వృద్ధి చెంది రూ.45,895 కోట్లకు చేరుకున్నాయి. అన్ని వ్యాపారాల్లో ఆదాయాలు పెరగడం ఇందుకు దోహదం చేసింది. గతేడాది తొలి ఆరు నెలలతో పోలిస్తే ఈ సారి పన్నుకు ముందు లాభం రూ.57,219 కోట్ల నుంచి రూ.71,253 కోట్లకు చేరింది. స్థూల ఆస్తులు 6% పెరిగి రూ.4.5 లక్షల కోట్లకు చేరాయి.

కూరగాయలు, ఉల్లిగడ్డలు ప్రియం కావడంతో నవంబరులో టోకు ధరలు ఎనిమిది నెలల గరిష్ఠ స్థాయికి చేరాయి. గత నెల టోకు ధరల ఆధారిత ద్రవ్యోల్బణ సూచీ (డబ్ల్యూపీఐ) 0.26 శాతానికి పెరిగింది. ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు ఏడు నెలలుగా డబ్ల్యూపీఐ మైనస్‌లోనే (ప్రతిద్రవ్యోల్బణ స్థితి) నమోదవుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అక్టోబరులో డబ్ల్యూపీఐ సూచీ -0.52 శాతంగా ఉంది. నవంబరులో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 8.18 శాతానికి పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఎనిమిది నెలల్లో (ఏప్రిల్- నవంబరు) ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.10.64 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పూర్తి ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాల్లో ఈ విలువ 58.34 శాతం కావడం గమనార్హం. 2022-23 ఏప్రిల్- నవంబరు వసూళ్లతో పోలిస్తే ఇవి 23.4 శాతం అధికమని ఆర్థిక శాఖ వెల్లడించింది.


# ఆరోగ్యం- మహాభాగ్యం

## సపోటా మిల్క్ షేక్ తాగేవారు తెలుసుకోవాల్సినవి



సపోటాను చలికాలంలో ఎక్కువగా తీసుకుంటారు కానీ సపోటాషేక్ తాగితే ఇది బరువు పెరగడంలో సహాయపడుతుంది. ఇంకా దానితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము. సపోటాలో గ్లూకోజ్, క్యాలరీలు పుష్కలంగా ఉన్నాయి. ఇది దేహానికి శక్తినిచ్చే వనరుగా చెప్పబడింది. సపోటాషేక్ తాగుతుంటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.చర్మ ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. కేశాల పెరుగుదలకు, ఆరోగ్యానికి ఇది మేలు చేస్తుంది.పేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. ఎముకలకు సపోటాషేక్ చాలా మంచిది. గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ఉత్తమమైనది. పలు రకాల క్యాన్సర్ వ్యాధులను దరిచేరనీయదు.

## బొప్పాయి గింజలు ఆరోగ్యానికి మేలు చేస్తాయా?



బొప్పాయి గింజలు ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లకు మంచి మూలం. అదనంగా, వాటిలో జింక్, ఫాస్పరస్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, కాల్షియం వంటి విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి.ఈ బొప్పాయి గింజలు చేసే మేలు ఏమిటో తెలుసుకుందాము. బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇవి శరీరం నుండి వ్యర్థాలను తొలగించడానికి దోహదపడతాయి. బొప్పాయి గింజల్లో కార్పైన్ అనే పదార్థం ఉంటుంది, ఇది ప్రేగులలోని పురుగులు, బ్యాక్టీరియాను చంపుతుంది. బొప్పాయి గింజలు మలబద్ధకాన్ని నివారించి జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడుతాయి.బొప్పాయి గింజలు తీసుకుంటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. బొప్పాయి గింజల్లో వుండే బలమైన యాంటీఆక్సిడెంట్లతో శరీరంలో అనేక రకాల క్యాన్సర్ల నుండి రక్షణ కలుగుతుంది. బొప్పాయిలో ఉండే కెరోటిన్, ఈస్ట్రోజెన్ లాంటి హార్మోన్ ఉత్పత్తిని నియంత్రించి పీరియడ్స్ పెయిన్‌ని అడ్డుకుంటుంది. బొప్పాయి గింజల సారాన్ని తీసుకోవడం వల్ల బ్యాక్టీరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చు.

## మీకు పానీ పూరీ తినడం అంటే ఇష్టమా? ఐతే ఈ సంతోషకరమైన వార్త



పానీ పూరి భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన రోడ్‌సైడ్ ఫుడ్‌లో ఒకటి. మెత్తని బంగాళాదుంపలు, పచ్చిబఠాలనీలు మరియు తీపి మరియు పుల్లని నీటితో నిండిన కరకరలాడే పూరీని తినడం ప్రజలకు వర్ణించలేని అనుభూతి.గోల్ కప్పే అని కూడా పిలువబడే పానీ పూరి తప్పనిసరిగా రోడ్డు పక్కన(స్ట్రీట్ ఫుడ్స్) ఉన్న ఆహారాలలో ఒకటి. ఇది భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో వివిధ పేర్లు మరియు రకాలుగా విక్రయించబడుతోంది.ఇది అపరిశుభ్రమైన వస్తువు అని ఆరోపించబడింది, అయితే ఇది నాణ్యమైన దుకాణాల్లో లేదా ఇంట్లో తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పానీ పూరీ భారతదేశం అంతటా విభిన్న రుచులతో తీపి, పులుపు మరియు కారం వంటి విభిన్న రుచులలో లభిస్తుంది.పానీ పూరీని ఒక్కసారిగా నోటిలో చిందకుండా పెట్టడం ఒక ప్రత్యేకమైన కళ. రుచికి అతీతంగా, పానీ పూరి ఉత్సాహానికి చిహ్నం. నాణ్యమైన పానీ పూరీ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఈ పోస్ట్‌లో చూద్దాం.ఈ ప్రసిద్ధ రోడ్ ఫుడ్ సుగంధ ద్రవ్యాలు మరియు జీర్ణ పదార్థాల మిశ్రమంతో అందించబడుతుంది. జీలకర్ర, చింతపండు మరియు నిమ్మకాయల జోడింపు జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపించడంలో సహాయపడుతుంది.ఇది నమ్మడానికి కొంచెం కష్టంగా ఉండవచ్చు, కానీ పానీ పూరీ నిజానికి పోషకాలతో నిండి ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం మరియు విటమిన్ సి ఉన్నాయి, ఇది శరీరం యొక్క మొత్తం ఆరోగ్యానికి సహాయపడుతుంది మరియు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉండొచ్చు. అయితే పానీ పూరీని కొంత మొత్తంలో తింటే బరువు తగ్గవచ్చని పోషకాహార నిపుణులు అంటున్నారు. బానీ పూరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీవక్రియకు సహాయపడుతుంది మరియు కేలరీలు తక్కువగా ఉంటుంది.పానీ పూరీ రుచి దానికి జోడించిన పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. జీలకర్ర, మిరియాలు, అల్లం మరియు నిమ్మకాయ వంటి పదార్థాలు మీ రక్తంలో చక్కెర స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి.పానీ పూరీలో జోడించిన జల్జీరా నీరు ఎసిడిటీ మరియు దాని వల్ల కలిగే అసౌకర్యాన్ని నయం చేయడంలో సహాయపడుతుంది. ఇందులో వాడే కొత్తిమీర, పుదీనా వంటి పదార్థాలు బలమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉంటాయి.ఆవిరి మీద ఉడికించిన పానీ పూరీని ఉపయోగించడం ఎల్లప్పుడూ మంచిది.పీచు పెరగడానికి మొలకెత్తిన పెసలు, బఠానీలు, శెనగలను ఉపయోగించడం మంచిది.ఇంట్లో అవసరమైన చట్నీలను తయారు చేయడానికి ప్రయత్నించండి, ఇది ఆరోగ్యాన్ని మరియు రుచిని జోడిస్తుంది.పుల్లటి మరియు చేదు చింతపండు నీటికి బదులుగా, మీరు తక్కువ కేలరీలు కలిగిన జీలకర్ర

## టీ తాగడం వల్ల శరీరానికి కలిగే ప్రయోజనాలు



ఇంటి , ఆఫీస్ పనులతో తలమునకలైనా మొదటిసారిగా గుర్తొచ్చేది టీనే. పొగలు కక్కే టీ తాగడం వల్ల అప్పటి వరకూ ఉన్న ఒత్తిడి తగ్గుతుంది.మరి టీ వల్ల కలిగే ప్రయోజనాల గురించి మరింత తెలుసుకుందాం.ఎలాంటి పరిస్థితుల్లో అయినా మనల్ని ప్రేరేపించేది టీ ఒక్కటే. నాలుకకు ఇచ్చే రుచి మరియు శరీరంలో కలిగించే వెచ్చదనం ద్వారా ఉపశమనం కలుగుతుంది. అంతేకాకుండా శరీరానికి విటమిన్స్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు అందుతాయి. దీంతో ఎముకలు కూడా దృఢంగా మారాతాయట. అయితే రోజులో కొంతమంది అదే పనిగా టీలు తాగుతుంటారు. టీని మితంగానే తాగాలంటున్నారు నిపుణులు.గ్రీన్ టీ, బ్లాక్ టీ లేదా హెర్బల్ టీలో బలమైన పాలీఫెనాల్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. కణాల క్షీణతను నివారించడంతో పాటు, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.టీని రోజూ తీసుకోవడం వల్ల రక్తనాళాల్లోని కొవ్వు నిల్వలు కరిగి రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి టీ ఒక ఛాంపియన్ గా పని చేస్తుంది. ఇందులోని కాటెచిన్ కొవ్వును కరిగించి జీవక్రియను మెరుగుపరుస్తుంది.టీలో ఉండే కెఫిన్ మరియు ఎల్.థియానైన్ సమ్మేళనాలు మెదడు తెలివితేటలు, చురుకుదనం మరియు ఏకాగ్రతతో పని చేస్తాయి.పుదీనా మరియు అల్లంతో చేసిన హెర్బల్ టీ మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది మరియు కడుపులో ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తుంది మరియు ఉబ్బరం మరియు జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం అందిస్తుంది. ఇందులో ఉండే అమినో యాసిడ్ మరియు ఎల్-థియనైన్ సహజంగా ఒత్తిడిని తగ్గించి రోజువారీ పనులను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరిస్తాయి.టీలో పుష్కలంగా ఉండే విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు మొదలైనవి శరీరంలోని రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి మరియు వ్యాధి క్రిముల దాడిని నిరోధించే సామర్థ్యాన్ని అందిస్తాయి.టీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. దాంతో శరీరం అలసట లేకుండా ఎప్పుడూ రిఫ్రెష్‌గా ఉండగలుగుతుంది. టీలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. టీలో రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచే ఒక పదార్థం కూడా ఉంది. మొత్తానికి టీ తాగడం వల్ల శరీరం ఆరోగ్యం మెరుగుపడుతుందంటే అతిశయోక్తి కాదు.

# జర్నలిస్టులకు ఎప్పుడూ అండగానే ఉంటా....

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు సమస్య పరిష్కారం చేస్తా
రాష్ట్రానికే ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళు రోల్ మోడల్
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటాం :
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఖమ్మం జిల్లా ఉండాలనేదే మా అభిమతం.
ఏ పద్ధతిలో మీకు ఇళ్ల స్థలాలు ఇస్తే భవిష్యత్తులో కూడా సమస్య
రాకుండా ఉంటుందో అదే పద్ధతిలో ఇవ్వాలని మా ప్రయత్నం.
కొంతమంది జోరీగ లాగా నా చెవిలో ఎన్ని చెప్పినా నేను
పట్టించుకోలేదు. పట్టించుకోను కూడా.
నేను చెప్పే మాట ఒక్కటే.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

ఖమ్మం: భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ,
లీగల్ ఇష్యూస్ రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలనేదే తమ అభిమతమని రాష్ట్ర రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం లోని మంత్రి పోంగులేటి
క్యాంప్ కార్యాలయం లో తనని కలిసిన జర్నలిస్టులతో మంత్రి పోంగులేటి సుదీర్ఘంగా చర్చించారు
సీఎం రేవంత్ రెడ్డి, తాను ఇదే సంకల్పతో ఉన్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇద్దామని అనుకున్నామని , అదే సమయంలో సుప్రీంకోర్టు తీర్పు వచ్చిందని , దీంతో ప్రక్రియ ఆగిపోయిందని తెలిపారు. జర్నలిస్టులలో పేద, బీద ,బలహీన వర్గాలకు చెందిన వారే ఉంటారని, మీరు చెల్లించే డబ్బులు తీసుకోవడం ప్రభుత్వానికి పెద్ద విషయమేమీ కాదని, అయితే ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చేసిన తర్వాతే తీసుకుంటామని స్పష్టం చేశారు. అది కూడా ఎంతో దూరంలో లేదని, ఇప్పటికే ప్రభుత్వం ఓ కసరత్తు చేస్తుందని, ఖమ్మం జిల్లా నుంచే ఆ ప్రక్రియను మొదలు పెడతామని హామీ ఇచ్చారు. రెవెన్యూ , సమాచార శాఖలకు చెందిన మంత్రిగా ఇప్పటికే తనకు స్పష్టత ఉందని, అధికారులతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఏ



పద్ధతిలో చేస్తే జర్నలిస్టు సమాజానికి మేలు జరుగుతుందో , అదే పద్ధతిని అనుచరిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు సంబంధించి....కొంతమంది తన చెవిలో జోరీగ లాగా ఎన్ని చెప్పినా వినిపించుకోలేదని, భవిష్యత్తులో కూడా వినిపించుకోనని కుండ బద్దలుకొట్టారు. తాను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు జర్నలిస్టులో పక్షానే ఉంటామని మరో మారు స్పష్టం చేశారు. జర్నలిస్టులతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసిన మంత్రి పొంగులేటి.. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని కొనసాగిస్తానని చెప్పారు. జర్నలిస్టుల ముఖ్య నాయకులు , మూడు ప్రధాన సంఘాలు ఇంత పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అతి కొద్ది రోజుల్లోనే శుభవార్త వింటారని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఖమ్మం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాస్ రెడ్డి తో ఫోన్ సంభాషణ జరిపిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పై స్పష్టమైన విధివిధానాలను , ఒక రూట్ మ్యాప్ ను తయారు చేయాలని ఆదేశించారు. జర్నలిస్టు ప్రతినిధి బృందం వచ్చి కలుస్తుందని వారితో చర్చించి న్యాయపరమైన లాంటి చిక్కులు లేకుండా భవిష్యత్తులోనూ సమస్యలు రాకుండా ఉండే విధానాన్ని రూపొందించాలని సూచించారు. అనంతరం మూడు సంఘాల ప్రధాన నేతలతో కూడిన జర్నలిస్టు ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ నారాయణ, టి యు డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టి .డబ్ల్యు.జే.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టీజేఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు ,ప్రధాన కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు , ప్రధాన పత్రికల బ్యూరోలు నలజాల వెంకట్రావు, వెలుగు ప్రశాంత్ రెడ్డి, నమస్తే తెలంగాణ జిల్లా బ్యూరో మాటేటి వేణుగోపాలరావు,మనం పత్రిక బ్యూరో నామా పురుషోత్తం, సూర్య బ్యూరో సత్యనారాయణ, వార్త స్టాఫర్లు గుద్దేటి రమేష్ బాబు, మొయినుద్దీన్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా స్టాపర్లు టీవీ9 నారాయణ, ఎన్టీవీ భూపాల్, సాక్షి టీవీ మహేందర్, బిగ్ టీవీ భాస్కర్ , అమ్మ టీవీ ఉపేందర్ టౌన్ రిపోర్టర్లు, కెమెరామెన్ అసోసియేషన్ ఆలస్యం అప్పారావు, ఫోటోగ్రాఫర్లు , మహిళా జర్నలిస్టులు ఈశ్వరి, మధులత, జర్నలిస్ట్ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన...మంత్రి పొంగులేటి, మువ్వా, దయానంద్









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి నియోజకవర్గం లోని పలు కుటుంబాలను రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , %u+శ్రీణజ% చైర్మన్ మువ్వా విజయ్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ వారు పరామర్శించారు. సత్తుపల్లి నియోజకవర్గం లోని సదాశివనపాలెం గ్రామానికి చెందిన తుమ్మూరు భారతికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అదేవిధంగా లింగాల గ్రామానికి చెందిన మట్టూరి భద్రమ్మ ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం అడసర్లపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి ఇటీవల హార్ట్ సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న వారు ఆయన పరమశించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా.. సదాశివని పాలెం గ్రామానికి
చెందిన కాంగ్రెస్ నాయకులు కాలినేని రాజేష్ మాతృమూర్తి కాలినేని కుమారి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని వారిని పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో పరుగు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఉన్నా.. సాధించింది సున్నా..

### బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం ..

### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ వైరా/ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు. ఇది చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. కేంద్రబడ్జెట్ బీహార్ బడ్జెట్ గా మారిందని అభివర్ణించారు. బీజేపీ నుంచి 8మంది ఎంపీలు తెలంగాణలో ఉన్నా నిధులు సాధించింది సున్నా అని విమర్శించారు. రాష్ట్రానికి నిధుల కోసం కొట్లాడాల్సిన కాంగ్రెస్ నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నా సాధించింది శూన్యమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి కేంద్రాన్ని కోరుతున్నా, నవోదయ, సైనిక్ స్కూళ్లు, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ లాంటి విద్యాలయాల ప్రకటన గానీ, తెలంగాణకు ఉపయోగపడే మరే అంశం గానీ బడ్జెట్లో లేదన్నారు. ప్రాంతీయ పార్టీలకు ఎంపీలు ఉంటేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు.

## ఈనెల 15 లోపు పంచాయతీఎన్నికల నోటిఫికేషన్... మంత్రి

ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని
జిల్లా కలెక్టర్ ముజముల్ ఖాన్ కు ఫోన్లో ఆదేశించిన..
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ ఫిబ్రవరి 2 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా మండలం విప్పలమడక గరికపాడు దాసాపురం గ్రామాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఈనెల 15 లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని అన్నారు.
రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజముల్ ఖాన్ కు ఫోన్లో సూచించారు.
అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలిపారు. గన్నవరం గొల్లపూడి గ్రామాలలో 80 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని దానిని అర్హులైన పేదలకు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గ్రామాల్లో సిసి కెమెరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై గోపతి నరేష్



పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం/ ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్):

ముత్తారం మండలం కేసనపల్లి గ్రామంలో ఆదివారం రోజున సీసీ కెమెరాలపై ఎస్సై గోపతి నరేష్ గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమెరాలను అమర్చడం వల్ల చైన్ స్నాచింగ్, మాదకద్రవ్యాల స్మగ్లింగ్, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన నేరాలను అరికట్టడం మరియు నేరాలను త్వరితగతిన చేదించడంలో సీసీ కెమెరాలు కీలకమైనవి అన్నారు . శాంతి భద్రతల దృష్ట్యా ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులకు సమానం అని తెలిపారు. అంతేకాకుండా నేరాలను అరికట్టి సమాజంలో క్రైమ్ రేట్ ను తగ్గించడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్రను పోషిస్తున్నాయని ఆయన అన్నారు. జనసంచారం, రద్దీ ఎక్కువగా ఉండే వ్యాపార ప్రాంతాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవడం వల్ల భద్రత చేకూరుతుందని గ్రామస్తులకు తెలిపారు.

## చొప్పదండి మున్సిపాలిటీ కేంద్రంలో స్ట్రీట్ వెండర్స్ యాక్ట్ అమలు చేయాలి



చొప్పదండి/ కరీంనగర్, ఫిబ్రవరి 02 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లో బీఎమ్ఎస్ ఆధ్వర్యంలో వీధి వ్యాపారుల సమావేశం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి బీఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ హాజరయినారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూచొప్పదండి పట్టణం ను ఆదారం చేసుకుని చాల కుటుంబాలు వీది వ్యాపారం ద్వారా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, వీరికి ప్రభుత్వం నుండి గాని ఇతరత్రాగాని ఎలాంటి సహాయసహకారాలు ఉండట్లేదు, అదేవిధంగా నగరంలో స్ట్రీట్ వెండర్స్ ఆక్ట్ ను అమలు పరచాలని కోరుతున్నాము.పట్టణంలో స్ట్రీట్ వెండర్స్ సౌలబ్యం కోసం ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి తీసుకురావాలి.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పీఎమ్ స్వానిది లోన్లు కూడా అందరికీ అందడం లేదు,కొందరికి మాత్రమే అందుతున్నాయి. వారికి మున్సిపల్ శాఖ అందించే స్ట్రీట్ వెండర్స్ కార్డులు సకాలంలో అందడం లేదు.పట్టణంలో పోలీసు,మున్సిపల్, ట్రేడ్ యూనియన్ లతో కలిసి వెండింగ్ కమిటి ఏర్పాటు చేయాలని ఆయన కోరినారు.ఈ కార్యక్రమంలో బీఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్,నాయకులు గంగు శ్రీనివాస్,రాజు,రవి,వీది వ్యాపారులు పాల్గొన్నారు .

## కూతురు వివాహానికి కెసిఆర్‌ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు

ఉప్పల్, జనవరి 2 (అక్షరం న్యూస్)

ఎర్రవెల్లి లోని తన నివాసం లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ( కేసిఆర్) ని ఆదివారం కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు ఆహ్వానించారు.



# తెలంగాణ కాంగ్రెస్ భారీ ధర్నా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్)**

కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పై వివక్షకు నిరసన గా రాష్ట్ర కాంగ్రెస్ భారీ ధర్నా చేయనుంది. ఆదివారం సాయంత్రం 4 గంటలకు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా జరగనుంది. నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు మహేష్ గౌడ్ పిలుపిచ్చారు. ధర్నాలో భాగంగా కాంగ్రెస్ నేతలు ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి, తెలంగాణ కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయనున్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షకు నిరసనగా టీపీసీసీ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఫిబ్రవరి 3న (సోమవారం) స్థానిక అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పీసీసీ చీఫ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపిచ్చారు.

కాగా కేంద్ర బడ్జెట్ తెలంగాణ హక్కులను, ఆకాంక్షలను కాలరాసిందని రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ఆక్షేపించింది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి అంశాలను పట్టించుకోలేదని విమర్శించింది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ)కి 5 వాతం వాటాను అందిస్తున్న తెలంగాణను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించింది. రాష్ట్రం నుంచి రూ.26 వేల కోట్ల పన్ను ఆదాయం కేంద్రానికి వెళ్లిందని, 8 మంది బీజేపీ ఎంపీలను తెలంగాణ గెలిపించి పంపించిందని గుర్తుచేసింది. అయినా.. తెలంగాణకు ప్రధాని మోదీ ద్రోహం చేశారని విమర్శించింది. ఈ బడ్జెట్లో కేంద్ర సెస్లను మరింత పెంచుకుందని, దానివల్ల రాష్ట్రాల పన్నుల వాటాలు తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది. కేంద్ర సౌజన్య పథకాలపై రాష్ట్రాలు ఆధారపడేలా నిధులు పెంచిందని, సీఎస్ఎస్లను రాష్ట్రాలు వర్తింపజేసుకోవాలా.. లేదా.. అన్న స్వయం నిర్ణయాధికారాన్ని విస్మరించిందని విమర్శించింది.

ˇనివారం సీఎం రేవంత్రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన సమావేశంలో కేంద్ర బడ్జెట్పై చర్చించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డి.శ్రీధర్బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క ఈ సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలపై భట్టివిక్రమార్క ఓ పత్రికాప్రకటనను విడుదల చేశారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్బాబు కూడా ఈ అంశంపై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు, అభివృద్ధి ప్రాధామ్యాలను కేంద్రం అర్థం చేసుకోలేకపోయిందని రాష్ట్ర ప్రభుత్వం విమర్శించింది. కొన్ని రకాల వస్తువులపై కస్టమ్ డ్యూటీని తగ్గిస్తున్నట్లు చెబుతూనే.. కేంద్రం తన సెస్లను పెంచుకుందని ఆరోపించింది. ఇలాంటి చర్యల వల్ల రాష్ట్రాలకు న్యాయబద్ధంగా రావాల్సిన పన్నుల వాటా తగ్గిపోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తంచేసింది.

# మహాకుంభ్లో 34 కోట్ల మంది పవిత్ర స్నానాలు



అయోధ్య: ఈ శతాబ్దంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమంగా ప్రయాగ్రాజ్లో జరుగుతున్న మహాకుంభ్ మేళా లో ఇప్పటి వరకూ 34 కోట్ల మంది త్రివేణి సంగమ స్నానాలు చేశారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మిల్కిపూర్ అసెంబ్లీ నియోజవర్గంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఏళ్ల తరువాత రామ్లల్లా ప్రతిష్ఠాపన జరిగినప్పుడు సమాజ్వాదీ పార్టీ వ్యతిరేకించిందని, అయోధ్య అంతర్జాతీయ విమానాశ్రయానికి మహర్షి వాల్మీకి పేరు పెట్టడాన్ని వ్యతిరేకించిందని, గత రెండు నెలలుగా ఆ పార్టీ చీఫ్ మహాకుంభ్కు వ్యతిరేకంగా టీట్లు చేస్తూనే ఉన్నారని అన్నారు. ఈరోజు వరకూ 34 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు చేశారని చెప్పారు. మిల్కిపూర్ ఉప ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 5న జరుగనుంది. ఈ ఎన్నికలు జాతీయతావాదానికి, ఆనువంశిక రాజకీయాలకు మధ్య జరుగుతున్న పోరుగా యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. 2017లో తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ల్యాండ్ మ్యాఫియా నడ్డివిరిచామని, యాంటీ ల్యాండ్ మాఫియా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రగతిపథంలోకి దూసుకువెళ్తే తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఎస్పీ భయపడుతోందని విమర్శించారు. ఇదే పార్టీ ఉత్తరప్రదేశ్ ప్రగతిని అడ్డుకుందని, అయోధ్యలో రామభక్తులపై తూటాలు పేల్చిందని, వారిని ఎంతమాత్రం నమ్మడానికి వీల్లేదని యోగి అన్నారు. మిల్కిపూర్ ఉప ఎన్నికల్లో సమాజ్వాది పార్టీ అభ్యర్థిగా అవధేశ్ ప్రసాద్ తనయుడు అజిత్ ప్రసాద్ పోటీ చేస్తుండగా, ఇండియా కూటమి భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉంది. సమాజ్వాదీ పార్టీ అభ్యర్థికి మద్దతు ప్రకటించింది. బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా చంద్రభాన్ పాశ్వాన్ను బరిలోకి దింపింది.

# హైదరాబాద్ పబ్ కాల్పుల కేసులో బిగ్ ట్విస్ట్.. ఏకంగా 23 బులెట్లు



**హైదరాబాద్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్)**

గచ్చిబౌలి ప్రిజం పబ్బు కాల్పుల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బత్తుల ప్రభాకర్ నుంచి మూడు తుపాకులను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. బీహార్ గ్యాంగ్ నుంచి తుపాకులు కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ప్రిజం పబ్బులో పోలీసులపై నిన్న(శనివారం) కాల్పులు జరిపి ప్రభాకర్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో సైబరాబాద్ సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రాంరెడి, ఇద్దరు బాన్సర్లు గాయపడ్డారు. కానిస్టేబుల్ తోడలోకి బులెట్ దూసుకుపోయింది. గాయపడ్డ కానిస్టేబుల్ను స్థానిక కాంటినెంటల్ హస్పిటల్కు పోలీసులు తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. స్పాట్లోనే ప్రభాకర్ నుంచి రెండు తుపాకులను, 23 బుల్లెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ మీడియాకు వెల్లడించారు.

ప్రిజం పబ్కు తరుచూ బత్తుల ప్రభాకర్ వస్తున్నట్లు తెలిసిందని.. దీంతో అతడిని పట్టుకునేందుకు వెళ్లడంతో కాల్పులు జరిపాడని చెప్పారు. బీహార్ నుంచి బత్తుల ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. మూడు తుపాకులతో పాటు నిందితుడి నుంచి చోరీకి ఉపయోగించే పరికరాలు కూడా స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ప్రభాకర్పై ఎక్కడెక్కడ కేసులు ఉన్నాయనే దానిపై ఆరా తీస్తున్నామని చెప్పారు. గచ్చిబౌలిలోని ప్రభాకర్ గదిలో తనిఖీలు చేశామని.. ఆయన గదిలో మరొక తుపాకీ స్వాధీనం చేసుకున్నామని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ తెలిపారు.

మల్టీ నేషనల్ కంపెనీలో పనిచేస్తున్న స్నేహితుడి రూమ్లో ప్రభాకర్ బస చేశారని చెప్పారు. వైజాగ్ జైల్లో తనతో పాటు ఉన్న ఖైదీని చంపేందుకు ప్రభాకర్ తుపాకులు కొనుగోలు చేశారని అన్నారు. జైల్లో తనను చిత్రహింసలు పెట్టినందుకు తోటి ఖైదీని చంపేందుకు కుట్ర పన్నారన్నారు. ప్రభాకర్ను విచారిస్తున్నామని ఈ విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రభాకర్పై తెలుగు రాష్ట్రాల్లో 80 కేసులు ఉన్నాయని తెలిపారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 16 కేసులు నమోదయ్యాయని చెప్పారు. 2023 నవంబర్ నుంచి ప్రభాకర్ తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. మొయినాబాద్ చోరీ కేసులో ప్రభాకర్ వేలిముద్రలను గుర్తించామని అన్నారు. ఆ డేటాతో సీసీ కెమెరాలను జల్లెడ పట్టినట్లు చెప్పారు. సీసీ కెమెరాలకు చిక్కకుండా మాస్కులు ధరిస్తూ ప్రభాకర్ పరారీ అవుతున్నాడని మాదాపూర్ డీసీపీ వినీత్ కుమార్ వెల్లడించారు.

# పార్లమెంట్లో రామాయణం సినిమా ప్రదర్శన..స్పెషల్ గెస్ట్ ఎవరంటే..?



1993లో విడుదలైన జపనీస్-ఇండియన్ యానిమేషన్ మూవీ రామాయణ: ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామ సినిమాని పార్లమెంట్లో ప్రదర్శించనున్నట్టు గీక్ పిక్చర్స్ వెల్లడించింది. ఈ షోకి పార్లమెంట్ సభ్యులు కూడా వస్తారని ప్రెస్రిలీజ్లో ప్రస్తావించింది. దీంతో పాటు సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులనూ ఆహ్వానించినట్టు తెలిపింది. పార్లమెంట్లో తమ చిత్రాన్ని ప్రదర్శించేందుకు అనుమతినివ్వడంపై గీక్ పిక్చర్స్ ఆనందం వ్యక్తం చేసింది. ఈ అవకాశాన్ని అరుదైన గౌరవంగా భావిస్తున్నట్టు వెల్లడించింది. రామాయణం ఎన్ని తరాలకైనా ఆదర్శంగా నిలుస్తుందని, అలాంటి చిత్రాన్ని పార్లమెంట్లో ప్రదర్శించడం నిజంగా గొప్ప విషయమని వివరించింది.

అయితే..రామాయణ..ది లెజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా యానిమేషన్ చిత్రాన్ని ఈ ఏడాది జనవరి 24వ తేదీన హిందీ, తమిళం, తెలుగుతో పాటు ఇంగ్లీష్లోనూ డబ్ చేసి విడుదల చేశారు. 4%ఖ% ఫార్మాట్లో రిలీజైన ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. %ూూా% ఫిల్మ్స్, ఎక్సెల్ ఎంటర్టైన్మెంట్ ఇండియాలో ఈ సినిమాని డిస్ట్రిబ్యూట్ చేసింది. ఈ సినిమాని యుగో సకో, రామ్ మోహన్, కొయిచి ససకీ డైరెక్ట్ చేశారు. మరో హైలైట్ ఏంటంటే%ౌ%హిందీ రామాయణంలో రాముడిగా నటించి పేరు తెచ్చుకున్న అరుణ్ గోవిల్..ఈ సినిమా హిందీ వర్షన్కి డబ్బింగ్ చెప్పారు. శత్రుఘ్ను సిన్హా సినిమాకి నరేటర్గా తన వాయిస్ అందించారు. బాహుబలి రైటర్, ఎస్ఎస్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్%ౌ%ఈ సినిమాకి సంబంధించిన క్రియేటివ్ అడాప్షన్ బాధ్యతలు తీసుకున్నారు. 1993లోనే రామాయణ, ది లిజెండ్ ఆఫ్ ప్రిన్స్ రామా సినిమా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో స్క్రీనింగ్ అయింది. కాకపోతే..అప్పట్లో ఇది థియేటర్లలో రిలీజ్ కాలేదు. ఆ తరవాత టీవీ ఛానల్స్లో టెలికాస్ట్ అయ్యాక ఒక్కసారిగా ఇండియాలోనూ పాపులారిటీ వచ్చింది. ఇప్పుడు ఇదే సినిమాని పార్లమెంట్లో ప్రదర్శిస్తుండడం ఆసక్తికరంగా మారింది.

# ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా.




## - పాత్రికేయుల సమావేశంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్)**

కరీంనగర్ రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ %ఎ%నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు.. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు... ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని.. ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు... గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణ అయితే రాణించానో.. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు... ఉత్తర తెలంగాణలో కరీంనగర్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. కాంగ్రెస్ కారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి యువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు... కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు..ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సంబురాలు

**కరీంనగర్, ఫిబ్రవరి 2 (అక్షరం న్యూస్)**

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డికి టికెట్ కేటాయించినందుకు గానూ కరీంనగర్ లో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. నగరంలోని తెలంగాణ చౌక్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్వీట్లను పంచుకున్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. సోనియా, రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. రానున్న ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని.. సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. లక్షల మంది జీవితాల్లో వెలుగునింపిన వ్యక్తి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకువచ్చారని చెప్పారు. విద్యారంగంలో తనదైన శైలితో సేవలందించారని గుర్తుచేశారు. గెలుపు నిర్ణయం ఖచ్చితమైపోయిందన్నారు. గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టుల కుట్ర.. భగ్నం చేసిన భద్రతా దళాలు

ఛత్తీస్గఢ్, ఫిబ్రవరి 02: ఛత్తీస్గఢ్లో మవోయిస్టులు, భద్రత దళాల మధ్య బీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు - ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు-ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి.

మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్కౌంటర్లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు.

మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్గఢ్లో పలు ఎన్కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్కౌంటర్లో మొత్తం 24 మంది మరణించారు.

2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్గఢ్లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్గఢ్లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.



# అమ్మాయిలు అద్వితీయం

## అండర్ 19 టీ20 ప్రపంచకప్ విజేత భారత్
## ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయం
## తెలంగాణ స్టార్ త్రిష ఆల్‌రౌండ్ ప్రదర్శన
## పలువురు ప్రముఖుల అభినందనలు



అమ్మాయిలు అద్భుతం చేశారు! మలేషియా గడ్డపై భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ ప్రతిష్ఠాత్మక అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో టైటిల్ విజేతగా నిలిచారు. వరుసగా రెండోసారి టైటిల్‌ను ఒడిసిపట్టుకుని అమ్మాయిలు అద్వితీయమనిపించారు. సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటుతూ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయంతో తమ కలల కప్‌ను సొంతం చేసుకున్నారు. త్రిష, ఆయూశి, వైష్ణవి స్పిన్ విజృంభణతో సఫారీలు స్వల్ప స్కోరుకే పరిమితమయ్యారు. లక్ష్యఛేదనలో వికెట్ కోల్పోయిన యువ భారత్‌ను తెలంగాణ స్టార్ గొంగడి త్రిష దూకుడైన బ్యాటింగ్‌తో గెలుపు తీరాలకు చేర్చింది. సఫారీ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ అలవోకగా పరుగులు కొల్లగొట్టిన త్రిషకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌తో పాటు సిరీస్ దక్కాయి. ప్రపంచకప్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన త్రిషను పలువురు ప్రముఖులు అభినందనలతో ముంచెత్తారు.

కౌలాలంపూర్: భారత్ ఖాతాలో మరో ప్రపంచకప్ టైటిల్. భవిష్యత్ ప్రతీకలుగా భావిస్తున్న యంగ్ తరంగ్‌లు మెగాటోర్నీలో దుమ్మురేపారు. మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో తిరుగులేని ప్రదర్శన కనబరుస్తూ భారత్‌ను విజేతగా నిలిపారు. ఆదివారం వార్‌వన్‌సైడ్ అన్నట్లు సాగిన ఫైనల్ పోరులో యువ భారత్ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై చిరస్మరణీయ విజయం సాధించింది. తొలుత గొంగడి త్రిష(3/15), ఆయూషి శుక్లా(2/9), వైష్ణవిశర్మ(2/23) ధాటికి సఫారీలు 20 ఓవర్లలో 82 పరుగులకు చాపచుట్టేశారు. వీరి విజృంభణకు మీకి వాన్ వ్రూస్ట్(23) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ఆ తర్వాత స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన యంగ్ ఇండియా 11.2 ఓవర్లలో వికెట్ నష్టానికి 84 పరుగులు చేశారు. ఓపెనర్ త్రిష(33 బంతుల్లో 44 నాటౌట్, 8ఫోర్లు) మరోమారు సత్తాచాటగా, సనికా చాల్కె(26 నాటౌట్) ఆకట్టుకుంది. రెయిన్కె(1/14) ఒక వికెట్ దక్కింది. మెగాటోర్నీ ఆసాంతం ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన త్రిషకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తో పాటు 'ప్లేయర్ ఆఫ్ సిరీస్'దక్కింది.

భారత్ స్పిన్ తడాఖా:
తొలుత టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా.. బ్యాటింగ్ ఎంచుకుంది. ఇక్కడే సఫారీలు తప్పటడుగు వేశారు. మెగాటోర్నీలో తమ బౌలింగ్‌తో ప్రత్యర్థులను స్వల్ప స్కోర్లకు పరిమితం చేస్తున్న టీమ్‌ఇండియా ఫైనల్లోనూ అదే పునరావృతం చేసింది. జోషిత వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో జెమ్మా బోథా వరుసగా రెండు ఫోర్లతో దూకుడు కనబరిచింది. అప్పటికే పిచ్ పరిస్థితులపై అంచనాకు వచ్చిన భారత కెప్టెన్ నికీ ప్రసాద్..రెండో ఓవర్‌లోనే స్పిన్నర్ పరుణిక సిసోడియా(2/6) దింపి ఫలితం రాబట్టింది. పరుణిక బంతిని సరిగ్గా అర్థం చేసుకోని సిమోన్ లారెన్స్ క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ యువ పేసర్ షబ్నమ్ షకీల్(1/7) ఆఖరి బంతికి ప్రమాదకర బోథాను ఔట్ చేసింది. డ్రైవ్ ఆడబోయిన బోథా..వికెట్‌కీపర్ కమలిని చేతికి చిక్కింది. దీంతో దక్షిణాఫ్రికా 20 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. వచ్చి రావడంతోనే ఆయూషి శుక్లా తొలి బంతికే దైరా రమల్కాన్(3) క్లీన్‌బౌల్డ్ చేసింది.

షాట్ ఆడే క్రమంలో బంతిని అంచనా వేయలేకపోయిన రమల్కాన్ మూడో వికెట్‌గా వెనుదిరిగింది. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి దక్షిణాఫ్రికా 3వికెట్లకు 29 పరుగులు చేసింది. పరుణిక, ఆయూషికి తోడు లెఫ్టార్మ్ స్పిన్నర్ వైష్ణవిశర్మ కూడా జత కలువడంతో సఫారీల ఆటలు సాగలేదు. ఈ క్రమంలో త్రిషను ప్రయోగించడం భారత్‌కు కలిసొచ్చింది. 12వ ఓవర్‌లో రెన్కె(7)ను త్రిష ఔట్ చేసింది. ఆ మరుసటి ఓవర్‌లోనే కరాబో మెసో(10)..ఆయూషికి వికెట్ సమర్పించుకుంది. ఓవైపు వరుస వికెట్లకు తోడు పరుగుల రాక మందగించింది. మరోమారు బౌలింగ్‌కు వచ్చిన త్రిష..వరుస బంతుల్లో వాన్‌రూస్ట్(23), సెషెనీ(0)ను ఔట్ చేసి భారత్‌ను సంబురాల్లో ముంచింది. దీంతో ఆరో వికెట్‌కు 30 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. మరో ఎండ్‌లో తానేం తక్కువ కాదన్నట్లు వైష్ణవి..కౌలింగ్(15), మోనాలిసా(0)ను వెంటవెంటనే ఔట్ చేసింది. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి పరుణిక..అశ్లే(0) ఔట్ చేయడంతో సఫారీలు ఆలౌటయ్యారు.

త్రిషా ధనాధన్:
మెగాటోర్నీలో ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయకుండా బ్యాటింగ్‌లో దుమ్మురేపిన త్రిష..ఫైనల్లోనూ అదే జోరు కనబరిచింది. మరో ఓపెనర్ కమలిని(8)తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. తాను ఎదుర్కొన్న తొలి బంతినే బౌండరీగా మలిచిన త్రిష..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. కౌలింగ్‌ను రెండు ఫోర్లతో అరుసుకున్న త్రిష..సెషనీ ఓవర్‌లో మూడు ఫోర్లతో విరుచుకుపడింది. అయితే రెన్కె బౌలింగ్‌లో కమలిని ఔట్ కావడంతో తొలి వికెట్‌కు 36 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌కు బ్రేక్ పడింది.అప్పటికే క్రీజులో కుదురుకున్న త్రిషకు సనిక జతకలిసింది. వీరిద్దరు సఫారీ బౌలర్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నారు. వాన్‌విక్ 8వ ఓవర్‌లో సనిక రెండు ఫోర్లతో టచ్‌లోకి వచ్చింది. ఈ ఇద్దరు కూడా ఎక్కడా తడబాటుకు లోనుకాకుండా లక్ష్యాన్ని అంతకంతకు తగ్గించుకుంటూ వచ్చారు. 12వ ఓవర్‌లో రెండో బంతికి సనిక బౌండరీతో ఫైనల్ మ్యాచ్‌కు సూపర్ స్టయిల్‌లో ఫినిషింగ్ టచ్ ఇచ్చింది.

నారీశక్తి చూస్తే చాలా గర్వంగా ఉంది! ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టుకు అభినందనలు. జట్టు సమిష్టితత్వానికి, సంకల్పం, ధైర్యానికి ఈ విజయం ప్రతీకగా నిలిచింది. ఇది ఎంతో మంది యువ ప్లేయర్లకు స్ఫూర్తిగా నిలుస్తుంది.

వరుసగా రెండోసారి అండర్-19 టీ20 ప్రపంచకప్ సాధించిన భారత మహిళల జట్టుకు అభినందనలు. దక్షిణాఫ్రికాతో జరిగిన ఫైనల్లో యువ భారత్ చిరస్మరణీయ విజయం సాధించింది. ఇందులో కీలకపాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు ప్రత్యేక శుభాకాంక్షలు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలువడం రాష్ట్రానికి గర్వకారణం.
%-% సీఎం రేవంత్‌రెడ్డి

చారిత్రక విజయం
ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టు మనల్ని అందరినీ గర్వపడేలా చేసింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో సత్తాచాటారు. టోర్నీ ఆసాంతం రాణించిన తెలంగాణ అమ్మాయి త్రిషకు ప్రత్యేక అభినందనలు. ప్లేయర్ ఆఫ్ సిరీస్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ దక్కించుకుని త్రిష జట్టును ముందుండి నడిపించిన తీరు అద్భుతం.
%-% కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

టీమ్‌ఇండియా గర్వపడే సందర్భం
ఐసీసీ మహిళల అండర్-19 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టుకు అభినందనలు. మెగాటోర్నీలో అద్భుత ప్రదర్శన, సమిష్టితత్వం ప్రదర్శిస్తూ గొప్ప విజయాన్ని అందుకున్నారు. ప్రపంచకప్‌లో 300ల పైచిలుకు పరుగులు, 7 వికెట్లతో అసమాన ప్రదర్శన కనబరిచిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ప్రత్యేక అభినందనలు. భవిష్యత్ తరానికి త్రిష స్ఫూర్తిగా నిలుస్తుంది.
%-% హరీశ్‌రావు, మాజీ మంత్రి

స్కోరుబోర్డుజి

దక్షిణాఫ్రికా: బోథా(సి)కమలిని(బి)షబ్నమ్ 16, సిమోన్(బి)పరుణిక 0, రామల్కన్(బి)ఆయూషి 3, రెన్కె(సి)పరుణిక(బి)త్రిష 7, మెసో(బి)ఆయూషి 10, వ్రూస్ట్ (స్టంప్/కమలిని)(బి)త్రిష 23, కౌలింగ్(బి)వైష్ణవి 15, సెషెనీ(బి)త్రిష 0, వాన్‌విక్(సి)వైష్ణవి(బి)పరుణిక 0, లెగోడి(బి)వైష్ణవి 0, నిని 2 నాటౌట్‌బీ ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 20 ఓవర్లలో 82 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-11, 2-20, 3-20, 4-40, 5-44, 6-74, 7-74, 8-80, 9-80, 10-82బీ బౌలింగ్: జోషిత 2-0-17-0, పరుణిక 4-0-6-2, షబ్నమ్ 2-0-7-1, ఆయూషి 4-2-9-2, వైష్ణవి 4-0-23-2, త్రిష 4-0-15-3.

భారత్: కమిలిని(సి)లౌరెన్స్(బి)రెన్కె 8, త్రిష 44 నాటౌట్, సనిక 26 నాటౌట్‌బీ ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 11.2 ఓవర్లలో 84/1బీ వికెట్ల పతనం: 1-36బీ బౌలింగ్: నిని 1-0-7-0, కౌలింగ్ 2-0-19-0, రెన్కె 4-1-14-1, సెషెనీ 1-0-12-0, వాన్‌విక్ 1-0-12-0, లెగోడి 1.2-0-10-0, బోథా 1-0-9-0.

# అభిషేక్ విశ్వరూపం

## 37 బంతుల్లో ధనాధన్ సెంచరీ
## ఫాస్టెస్ట్ సెంచరీ తృటిలో మిస్
## 20 ఓవర్లలో భారత్ 247/9
## ఇంగ్లండ్‌పై భారీ విజయం

సముద్రతీర నగరం ముంబైని అభిషేక్‌శర్మ సునామీ ముంచెత్తింది! చల్లని సాయంత్రం వేళ అప్పటి వరకు చల్లని గాలులతో ప్రశాంతంగా కనిపించిన అరేబియా సముద్రతీర ప్రాంతం అభిషేక్ బౌండరీలతో ఊహించని రీతిలో పోటెత్తింది. వాంఖడే వేదికగా ఇంగ్లండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ ఈ పంజాబ్ పుత్తర్ కొట్టిన కొట్టుడుకు రికార్డులు సలామ్ కొట్టాయి. సింగిల్స్‌తో పిల్ల కాలువలా మొదలైన ప్రవాహం ఊహించని రీతిలో ఫోర్లు, భారీ సిక్స్‌లతో ఉప్పెనలా విరుచుకుపడింది. ఈ హఠాత్ పరిణామం నుంచే తేరుకునే అవకాశమివ్వని అభిషేక్ ధాటికి బౌండరీలు చిన్నబోయాయి. 37 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్న ఈ యంగ్‌తరంగ్ భారత్ తరఫున టీ20ల్లో రెండో వేగవంతమైన సెంచరీ ఖాతాలో వేసుకున్నాడు. అభిషేక్ ధాటికి భారీ స్కోరు అందుకున్న టీమ్ ఇండియా.. ఇంగ్లండ్‌ను 97 పరుగులకే కుప్పకూల్చింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది.

ముంబై : టీమ్ ఇండియా నయా సంచలనం అభిషేక్‌శర్మ మరోమారు జూలు విదిల్చాడు. తనలో విధ్వంసక ప్లేయర్‌ను తట్టిలేపుతూ ఇంగ్లండ్‌పై విరుచుకుపడ్డాడు. ఆదివారం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టీ20 మ్యాచ్‌లో భారత్ 150 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఓపెనర్ అభిషేక్‌శర్మ(54 బంతుల్లో 135, 7ఫోర్లు, 13సిక్స్‌లు) ధనాధన్ సెంచరీతో టీమ్ ఇండియా 20 ఓవర్లలో 247/9 స్కోరు చేసింది. ఇంగ్లండ్ బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ అభిషేక్ సునామీ సెంచరీతో విరుచుకుపడ్డాడు. శివమ్‌దూబే(30), తిలక్‌వర్మ(24) ఆకట్టుకున్నారు. కార్స్(3/38), మార్క్‌వుడ్(2/32) రాణించారు. భారీ లక్ష్యఛేదనకు దిగిన ఇంగ్లండ్ 10.3 ఓవర్లలో 97 పరుగులకే కుప్పకూలింది. షమీ అభిషేక్ దూబే వరుణ్ ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. సాల్ట్(55) మినహా అందరూ పెవిలియన్‌కు క్యూ కట్టారు. సూపర్ సెంచరీతో అదరగొట్టిన అభిషేక్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్', 14 వికెట్లు పడగొట్టిన వరుణ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'దక్కాయి.

అభిషేక్ హోరు : తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు మెరుగైన శుభారంభం దక్కింది. ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న ఓపెనర్ శాంసన్(16) మరోమారు నిరాశపరిచాడు. అయితే అభిషేక్ ఈసారి జట్టు బాధ్యతలను భుజానేసుకున్నాడు. తన మెంటార్ యువరాజ్‌సింగ్ శైలిని పుణికిపుచ్చుకున్న ఈ పంజాబీ బ్యాటర్ ఇంగ్లండ్ బౌలర్లను దునుమాడాడు. మొదట సింగిల్స్‌కే మొగ్గుచూపిన శర్మ.. ఆ తర్వాత బౌండరీలతో చెలరేగాడు. ఆర్చర్ వేసిన 3వ ఓవర్‌లో మొదలైన ఈ చిచ్చరపిడుగు జోరు ఆఖరి దాకా కొనసాగింది. ఆర్చర్‌ను ఓ ఫోర్, రెండు సిక్స్‌లు అరుసుకున్న అభిషేక్ ఆ తర్వాత వుడ్, ఓవర్టన్ పనిపట్టాడు. ఈ క్రమంలో 17 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. మరో ఎండ్‌లో తిలక్ జత కలువడంతో పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 95 పరుగులు చేసింది. ఓవైపు తిలక్ ఔటైనా అభిషేక్ జోరు ఏమాత్రం తగ్గలేదు. బౌలర్‌తో సంబంధం లేకుండా బాదుడే లక్ష్యంగా పెట్టుకున్న శర్మ 37 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ప్రేక్షకులకు పసందైన విందు అందించిన అభిషేక్ తనదైన శైలిలో అభివాదం చేశాడు. సెంచరీ తర్వాత..దూకుడు తగ్గినా పరుగుల రాక మందగించలేదు.
7 అంతర్జాతీయ టీ20ల్లో భారత్ తరఫున అభిషేక్‌శర్మ(135)ది అత్యుత్తమ స్కోరు. గిల్(126లి) రికార్డును అభిషేక్ దాటేశాడు.



# తెలంగాణ కా త్రిషాన్



గొంగడి త్రిష..ప్రస్తుత భారత క్రికెట్‌లో మారుమోగుతున్న తెలంగాణ అమ్మాయి పేరు! ఊహ తెలియని వయసులోనే క్రికెట్ బ్యాట్ చేతపట్టిన ఈ భద్రాచలం చిన్నది అంతర్జాతీయ స్థాయిలో దేశ ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేస్తున్నది. మలేషియా వేదికగా జరిగిన ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను విజేతగా నిలువడంలో త్రిషాది కీలక పాత్ర. ప్రత్యర్థి ఎవరన్నది లెక్కచేయని నైజంతో బరిలోకి దిగే త్రిష.. తాను ఎదుర్కొన్న తొలి బంతి నుంచే ఎదురుదాడికి దిగడంలో దిట్ట అని చెప్పొచ్చు. మెగాటోర్నీలో ఏడు మ్యాచ్‌లాడిన ఈ యువ క్రికెటర్ 77.25 సగటుతో 309 పరుగులు సాధించింది.

వెస్టిండీస్‌తో మొదలై దక్షిణాఫ్రికాతో మ్యాచ్ వరకు త్రిష తనదైన శైలిలో ప్రతీ పోరులో సత్తాచాటింది. ఈ క్రమంలో ప్రత్యర్థులు నిర్దేశించిన స్వల్ప లక్ష్యఛేదనలోనూ తన మార్క్ బ్యాటింగ్‌తో జట్టును ముందుండి నడిపించింది. ఆడుతున్నది పేస్ అయినా.. స్పిన్ అయినా కళాత్మక షాట్లకు తోడు పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో పరుగులు కొల్లగొట్టింది. స్కాట్లాండ్‌తో సూపర్‌సిక్స్ పోరులో అజేయ సెంచరీ(110లి)తో కదంతొక్కింది. బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ మెగాటోర్నీ చరిత్రలో రికార్డు సెంచరీని తన పేరిట లిఖించుకుంది. ఇంగ్లండ్‌తో సెమీస్‌కు తోడు ఫైనల్లో సఫారీలపై సూపర్‌ఫామ్ కనబరుస్తూ భారత్‌కు రెండో ప్రపంచకప్‌ను అందించిన త్రిష..తెలంగాణ కా షాన్ అనడంలో అతిశయోక్తి లేదేమో!


**రూ.5 కోట్ల నజరానా**

మలేషియా వేదికగా జరిగిన ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టుకు బీసీసీఐ నగదు ప్రోత్సాహం ప్రకటించింది. ఆదివారం జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాపై ఘన విజయంతో వరుసగా రెండోసారి ప్రపంచకప్ టైటిల్ దక్కించుకున్న టీమ్ ఇండియాలో ప్లేయర్లతో పాటు సహాయక సిబ్బందికి 5 కోట్ల నజరానా ఇస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. 'టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టుకు అభినందనలు. డిఫెండింగ్ చాంపియన్ హోదాలో టైటిల్‌ను తిరిగి దక్కించుకున్నారు. ఈ చిరస్మరణీయ విజయానికి గుర్తింపుగా బీసీసీఐ 5 కోట్ల నగదు ప్రోత్సాహం ప్రకించింది. చీఫ్ కోచ్ నూషిన్ అల్ ఖదీర్, కెప్టెన్ నికీ ప్రసాద్‌కు శుభాకాంక్షలు. మెగాటోర్నీలో అపజయమెరుగకుండా ప్రపంచ విజేతగా నిలువడం గర్వకారణం' అని బోర్డు పేర్కొంది.



# హ్యాట్రిక్ కాంబో.. మళ్లీ నాని సినిమాకు ఆ మ్యూజిక్ డైరెక్టరే..





నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ ) నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసరా' బ్లాక్ బస్టర్ విజయం తర్వాత 'ది ప్యారడైజ్' కోసం మరోసారి కొలాబరేట్ అయ్యారు. ఈ నూతన చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. హీరో నాని కూడా తన పాత్ర కోసం రెడీ అయ్యేందుకు ఇంటెన్స్‌గా జిమ్‌లో వర్కవుట్స్ చేస్తున్నారు. తాజాగా ఈ మూవీకి సంబంధించి ఓ సెన్సేషనల్ అప్డేట్‌ని టీమ్ విడుదల చేసింది.

ఆ అప్డేట్ మరేదో కాదు.. ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్, రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడిగా ఎంపికైనట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'జెర్సీ, గ్యాంగ్‌లీడర్' హిట్స్ తర్వాత నాని, అనిరుధ్ కలిసి పనిచేస్తున్న మూడవ చిత్రమిది. వారు చేసిన గత రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్‌గా నిలవడంతో ఇప్పుడీ ప్రాజెక్ట్‌పై అంచనాలు భారీగా వున్నాయి. అనిరుద్ ఈ ప్రాజెక్ట్‌లో ఓకే అయినట్లుగా నాని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే.. అనిరుద్ కూడా సోషల్ మీడియాలో తన ఆనందాన్ని తెలియజేశారు.

"మేము మా హ్యాట్రిక్ కోసం పని చేయబోతున్నాం. ఇదొక అద్భుతం అవుతుంది. ప్యారడైజ్ ఇప్పుడు సినిమా. అనిరుద్‌కు స్వాగతం" అని నాని పోస్ట్ చేస్తే.. "ఇది నాకెంతో స్పెషల్. మై డియర్ నాని, శ్రీకాంత్ వెర్రిగా పోదాం" అని అనిరుద్ పోస్ట్ చేశారు. శ్రీకాంత్ ఓదెల పవర్ ఫుల్ లార్జర్ దెన్ లైఫ్ కథను ఇంటెన్స్ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమాను రెడీ చేసినట్లుగానూ, ఇది నానిని పూర్తిగా కొత్త, మాస్-డ్రైవ్ అవతార్‌లో ప్రజెంట్ చేయనుందని తెలుస్తోంది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని గ్రాండ్ స్కేల్‌లో నిర్మించనున్నారు. ఈ చిత్రం ఇప్పటివరకు నాని యొక్క మోస్ట్ హై బడ్జెట్ వెంచర్‌గా తెరకెక్కనుంది.

# సంధ్య థియేటర్ ఎఫెక్ట్.. 'తండేల్' వేడుకకు నో ఎంట్రీ బోర్డ్..

యువసామ్రాట్ అక్కినేని నాగ చైతన్య, డ్యాన్సింగ్ క్వీన్ సాయి పల్లవి జంటగా.. 'కార్తికేయ 2'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకున్న చందూ మొండేటి రూపొందిస్తోన్న చిత్రం 'తండేల్'. ఈ సినిమాపై ఇటీవల జరిగిన సంధ్య థియేటర్ ఎఫెక్ట్ బాగా పడింది. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైన ఈ చిత్ర ప్రీ రిలీజ్ వేడుకను గ్రాండ్‌గా నిర్వహించాలని ప్లాన్ చేశారు. ఇప్పటికే ఒకసారి వాయిదా పడిన ఈ వేడుక.. ఆదివారం ఎటువంటి హడావుడి లేకుండా, కేవలం చిత్రయూనిట్ సమక్షంలోనే జరగబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. దీనికి కారణం మాత్రం 'సంధ్య' థియేటర్ ఘటనే.



విషయంలోకి వస్తే.. ఈ వేడుకకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ విషయాన్ని మేకర్స్ ఇప్పటికే అధికారికంగా ప్రకటించి ఉన్నారు. అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కూడా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ ఈ 'ఐకానిక్ తండేల్ జాతర' పేరుతో నిర్వహిస్తున్న ప్రీ రిలీజ్ వేడుకకు పబ్లిక్ ఎవరూ రావద్దు అంటూ బోర్డులు పెట్టేశారు. ఈ వేడుకకు పబ్లిక్‌కు ఎంట్రీ లేదని, కేవలం ప్రసార మాధ్యమాలలో మాత్రమే ఈ వేడుకను చూడాలని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటనను విడుదల చేసింది.

ఈ ప్రకటనతో ఫ్యాన్స్ అంతా డిజప్పాయింట్ అవుతుంటే.. ఇది అల్లు అర్జున్ తీసుకున్న ముందు జాగ్రత్తగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సంధ్య థియేటర్ ఘటన అల్లు అర్జున్‌ని ఎంతగా మార్చి వేసిందో అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తుండటం విశేషం. మొత్తంగా అయితే.. 'పుష్ప 2' ఘన విజయం తర్వాత ఒక్క సక్సెస్ ఈవెంట్ కూడా మేకర్స్ నిర్వహించలేదు. ఆ సినిమా సక్సెస్ తర్వాత అల్లు అర్జున్ అటెండ్ అవుతున్న అఫీషియల్ ఫంక్షన్ ఇదే కావడంతో.. ఫ్యాన్స్ ఈ వేడుకకు భారీగా రావాలని ప్లాన్ చేసుకున్నారు. కానీ, చివరి నిమిషంలో ఈ వేడుకను కేవలం చిత్రబృందం సమక్షంలోనే నిర్వహించాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు.

# గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా బ్యానర్స్‌లో దుల్కర్ సినిమా..

దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతున్నారు. దుల్కర్ సల్మాన్‌కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్‌కు ఆయన దగ్గరవుతున్నారు. రీసెంట్‌గా ఆయన నుండి వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా సంచలన విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ సక్సెస్‌తో ఆయన తెలుగులో మరిన్ని సినిమాలు చేసేందుకు రెడీ అవుతన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాధినేనితో సినిమా చేస్తున్నట్లుగా ఇటీవల అనౌన్స్‌మెంట్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించారు.

లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఆకాశంలో ఒక తార' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి పనిచేస్తుండటం విశేషం. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర నిర్మాణంలో భాగమయ్యాయి. 'ఆకాశంలో ఒక తార' ఆదివారం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ పూజా కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్విని దత్ వంటి వారు హాజరై సందడి చేశారు. కాగా, ఈ మూవీ ముహూర్తపు షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, అశ్విని దత్ కెమెరా స్విచాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి గుణ్ణం గంగరాజు దర్శకత్వం వహించారు. నటీనటులు, ఇతర సిబ్బందికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు. టాలెంటెడ్ సుజిత్ సారంగ్ సినిమాటోగ్రఫర్‌గా, శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్న ఈ సినిమాను తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# బాలీవుడ్‌లో కోలీవుడ్ దర్శకుల హవా..



ఇటీవల కోలీవుడ్ దర్శకులకు బాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా పెరుగుతున్నాయి. గతంలో తమిళ చిత్రపరిశ్రమకు చెందిన దర్శకుడు భీమ్‌సింగ్, కె.బాల చందర్, భారతీరాజా, మణిరత్నం, అట్లీ వంటివారు హిందీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇపుడు యంగ్ జనరేషన్ దర్శకులకు కూడా హిందీ నిర్మాతలు అవకాశాలు ఇస్తున్నారు. షారూక్ ఖాన్ హీరోగా అట్లీ 'జవాన్' చిత్రాన్ని తెరకెక్కించి, కలెక్షన్లపరంగా సరికొత్త రికార్డులు నెలకొల్పారు. అలాగే, బాలీవుడ్ అగ్రహీరోలు అమీర్‌ఖాన్, అక్షయ్ కుమార్ హీరోలను కోలీవుడ్ దర్శకుడు ఏ.ఆర్.మురుగదాస్ డైరెక్ట్ చేశారు.

ఇపుడు సల్మాన్‌ఖాన్ హీరోగా 'సికిందర్' పేరుతో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్. అలాగే, రజనీకాంత్‌తో 'కూలీ' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న లోకేష్ కనకరాజ్.. తన తదపరి చిత్రాన్ని అమీర్‌ఖాన్‌తో తీయబోతున్నారనే ప్రచారం సాగుతుంది. అయితే, తమిళంలో ఇప్పటికే ఈయన కమిట్ అయిన చిత్రాలను పూర్తి చేసిన తర్వాతే బాలీవుడ్ ప్రాజెక్టుపై దృష్టిసారించే అవకాశం ఉంది. అదేవిధంగా 'రాకీ', 'సానికాయితం', 'కెప్టెన్ మిల్లర్' వంటి చిత్రాలను రూపొందించిన అరుణ్ మాథేశ్వరన్ ప్రస్తుతం ధనుష్ హీరోగా సంగీత దర్శకుడు ఇళయరాజా బయోపిక్‌ను తెరకెక్కిస్తున్నారు. ఇది పూర్తయిన తర్వాత హిందీ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు.

ఇంకా 'అమరన్' ఫేం రాజ్‌కుమార్ పెరియసామి, 'షేర్‌షా' ఫేం విష్ణువర్ధన్ కూడా బాలీవుడ్‌లో ప్రాజెక్టులు చేపట్టనున్నారు. ఒక్క తమిళ దర్శకులకే కాకుండా, దక్షిణాదిలోని ఇతర భాషలకు చెందిన దర్శకులకు కూడా బాలీవుడ్‌లో అవకాశాలు వస్తుండటం గమనార్హం. ముఖ్యంగా టాలీవుడ్ నుండి సందీప్ రెడ్డి వంగా ఇప్పటికే అక్కడ సుస్థిర స్థానం పదిలపర్చుకోగా.. 'వీరసింహారెడ్డి' దర్శకుడు గోపీచంద్ మలినేని 'జాట్'తో బాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి, క్రిష్ వంటి వారు ఇప్పటికే అక్కడ సినిమాలు చేసి ఉన్నారు.

# అప్పుడే కొత్త మూవీ.. కిరణ్ అబ్బవరం ఈ సారి ఎవరితో సినిమా చేస్తున్నాడో తెలుసా..?



టాలీవుడ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం గతేడాది క సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. కాగా ఈ టాలెంటెడ్ యాక్టర్ ప్రస్తుతం దిల్‌రుబా సినిమాలో నటిస్తుండగా.. ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీ రిలీజ్ కాకముందే కొత్త సినిమా ప్రకటించేశాడు కిరణ్ అబ్బవరం.మజాకా సినిమాకు తెరకెక్కిస్తున్న హాస్య మూవీస్ బ్యానర్‌లో కొత్త సినిమా ప్రకటించాడు. ఈ సినిమా కిరణ్ అబ్బవరానికి 11వది కాగా.. హాస్య మూవీస్‌కు ఏడో సినిమా. అంతేకాదు ఈ మూవీ పూజా కార్యక్రమం రేపు ఉదయం 8:15 గంటలకు రామానాయుడు స్టూడియోలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. దర్శకుడు, టైటిల్‌తోపాటు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.

# మీరు ఏదైనా అనుకోండి.. నాకు అనవసరం..

..వరుసగా అగ్ర హీరోలకు సంబంధించిన ప్రశ్నలు ఎదురవ్వడంతో హీరోయిన్ పూజాహెగ్డే అసహనానికి గురైంది. తాజాగా ఆమె కథానాయికగా నటించిన బాలీవుడ్ చిత్రం 'దేవా' ఇటీవల విడుదలైన ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా పూజాహెగ్డే, నటుడు షాహిద్ కపూర్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అగ్ర హీరోల చిత్రాల్లో నటించడంపై పూజా హెగ్డేను ప్రశ్నించగా ఆమె ఆగ్రహానికి గురయ్యారు."బాలీవుడ్ స్టార్ హీరోలైన సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్, రణ్‌వీర్ సింగ్, షాహిద్ కపూర్ వంటి స్టార్ హీరోల చిత్రాల్లో నటించడాన్ని లక్‌గా భావిస్తున్నారా? ఆ చిత్రాలకు మీరు అర్హులు అని అనుకుంటున్నారా?" అని విలేకరి ప్రశ్నించాడు. "నేను నటించిన ప్రతి చిత్రానికి నేను అర్హురాలినే. తమ చిత్రాల్లోకి నన్ను ఎంపిక చేసుకోవడంపై దర్శక నిర్మాతలకు కొన్ని కారణాలుంటాయి. ఏదైనా అవకాశం వచ్చినప్పుడు దానికి అనుగుణంగా సన్నద్ధమై పూర్తి స్థాయిలో ఆ క్యారెక్టర్‌కు న్యాయం చేయాలి. అలా చేస్తే అదృష్టం వరించినట్లే అనుకుంటాను. నా జీవితంలో అదే జరిగింది.. జరుగుతుంది. ఒకవేళ మీరు అదృష్టం వల్లే నాకు ఈ అవకాశాలు వచ్చాయనుకుంటే.. నేను ఏ మాత్రం బాధపడను. అలాగే అనుకోండి" అని ఆగ్రహంగా మాట్లాడారు. "మీరు సినిమాలు ఎలా ఎంచుకుంటారు? స్టార్ హీరోల చిత్రాలైతేనే చేస్తారా?" అని విలేకరి ప్రశ్నించగా స్టార్ హీరోల గురించి వరుస ప్రశ్నలు వేయడంపై పూజాహెగ్డే ఆగ్రహానికి గురయ్యారు. "అసలు మీ సమస్య ఏంటి?" అని ప్రశ్నించారు. వాతావరణం కాస్త హీటెక్కుతోందని భావించిన షాహిద్ కపూర్ వెంటనే సరదాగా మాట్లాడారు. "నువ్వు యాక్ట్ చేసిన స్టార్ హీరోలంటే అతడికి ఇష్టం అనుకుంటా. అతడు కూడా ఆ హీరోల పక్కన యాక్ట్ చేయాలనుకుంటున్నారు. అందుకే నీ నుంచి సలహాలు తీసుకుంటున్నట్లు ఉన్నారు" అని జోకులు వేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609